తెలుగు

# సరళ భారతి

8వ తరగతి



# భారత సంవిధానము

## పార్ట్ – IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్ద్రత.
హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టి కృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరం కృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ ఆరు నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

# సంప్రదాయ ఆటలు- ప్రాముఖ్యత

మహారాష్ట్ర మరియు తెలుగు రాష్ట్రాల ఆచార వ్యవహారాలలో, సంస్కృతీ సంప్రదాయాలలో, ఆటపాటలలో ఎన్నో సామ్యాలు కలవు. ఈ పుస్తకం మహారాష్ట్రలో తెలుగు భాషనభ్యసించుచున్న విద్యార్థులకై ఉద్దేశింపబడినది. అందువలన ఈ రాష్ట్రాల ఆటపాటల మేళవింపుకు ప్రతీకగా ఇరుప్రాంతాలలో ప్రచారం పొందిన నాలుగు స్తంభాలాట (మరాఠీలో ఖాంబ్ ఖాంబ్ ఖంబోలీ), చెమ్మచెక్క (జిమ్మ), ఒప్పులకుప్ప (ఫుగడి), అచ్చనగాయలు (సాగర్‌గోటి), వామన గుంటలు, బిళ్ళంగోడు (విటీదాండూ), ఏదరమేల (లగోరి), కళ్ళగంతలాట (అంధళీ కోశింబీర్) ఆటలను ఇరుప్రాంతాలకు చెందిన పిల్లలు కలిసిమెలిసి ఆడుకొంటున్నట్లు అట్టల మీద మరియు లోపల చిత్రములు చిత్రించబడ్డాయి.

ఈ భారతీయ సంప్రదాయఆటలు కేవలం ఆటలు మాత్రమే కావు. ఇవి మనోరంజనంతోపాటు శారీరక వ్యాయామాన్ని, తద్వారా ఆరోగ్యాన్ని సమకూరుస్తాయి. పరిశీలనాశక్తి, తార్కికశక్తి, వ్యూహరచన, ఏకాగ్రత, లక్ష్యసాధన (గురిచూడడం), గణిత నైపుణ్యాలకు పదునుపెట్టడమేగాక 'కంటి-చేతి' సమన్వయం వంటి మానసిక చలనాత్మక నైపుణ్యాలను (Psychomotor skills) కూడా అభివృద్ధిపరుస్తాయి. ఈ ఆటలు అధ్యయన ఉపకరణాలుగా ఉపయోగపడటమేగాక **'గెలుపు-ఓటమి'**లను సమానంగా స్వీకరించే స్థిరత్వాన్ని, ఇంద్రియజ్ఞానాన్ని కూడా పెంపొందిస్తాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ ఆటలు ఆడేవారికి, చూచేవారికి కూడా ఆనందాన్ని, ఆహ్లాదాన్ని చేకూర్చుతాయనడంలో ఎట్టి సందేహం లేదు. వీటిని అన్ని వయస్సులవారు ఆడి ఆనందించవచ్చును.

ఈ ఆటలు ఆడటానికి ప్రత్యేకించి పరికరాలు కొనవలసిన అవసరం లేదు. పర్యావరణానికి హాని కలిగించని, సర్వసాధారణంగా లభ్యమయ్యే వస్తువులను (రాళ్ళు, గింజలు, పెంకులు, కర్రలు మొ.వి) సునాయాసంగా సమకూర్చుకొని ఆడవచ్చు. కాని, ఇంతటి ప్రాముఖ్యతగల ఈ ఆటలను ప్రస్తుత కాలంలో పిల్లలు ఆడడం లేదు. కేవలం మొబైల్ మొదలగు సాంకేతిక ఉపకరణాలకు పరిమితమై స్థూలకాయం వంటి ఆరోగ్య సమస్యలకు గురి అవుతున్నారు. కావున ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారు చిన్నతనంలో ఆడుకొని, ఆనందించిన ఈ ఆటలను గురించి, వివరించి ప్రోత్సహించగలరు.




ప్రభుత్వ తీర్మానం క్రమ సంఖ్య: అభ్యాస్-2116/(ప్ర.క్ర. 43/16) ఎస్‌డీ-4 తేది 25.4.2016 ప్రకారం స్థాపించబడిన సమన్వయ సమితి యొక్క తేది 29.12.2017 రోజు సమావేశంలో ఈ పాఠ్యపుస్తకమును 2018-19 విద్యాసంవత్సరం నుంచి నిర్దేశించుటకుగాను అనుమతి ఇవ్వబడినది.

### తెలుగు

# సరళ భారతి

### 8వ తరగతి



మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 411 004.

I7SL77

మీ స్మార్ట్‌ఫోన్‌తో DIKSHA APP నుపయోగించి పాఠ్యపుస్తకం మొదటి పుటలోని QR CODE ను స్కాన్ చేసిన డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు ప్రతి పాఠంలోని QR CODE ను స్కాన్ చేసిన ఆ పాఠానికి సంబంధించిన అధ్యయన-అధ్యాపనలకు ఉపయుక్తమగు దృశ్య-శ్రవణ సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ప్రచురణ : **2018**
పునర్ముద్రణ: **2022**

©మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థవి. మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ సంచాలకుల లిఖితపూర్వక అనుమతి లేనిదే ఈ పుస్తకమునందలి ఏ భాగమును ఉటంకించుటగాని లేదా పునర్ముద్రించుటగాని చేయరాదు.

**Telugu Language committee**

Smt. B. Sarada, Chair Person
Smt. T. Suseela, Member
Smt. M. Vidya Benerji, Member
Smt. K. Anuradha, Member
Sri. B. Vijayabhaskar Reddy, Member
Dr. Smt. Thulasi Bharat Bhushan, Member-Secretary

**తెలుగు భాషా సమితి :**

శ్రీమతి భమిడిపాటి శారద- అధ్యక్షులు
శ్రీమతి టి. సుశీల- సభ్యులు
శ్రీమతి ఎమ్. విద్యా బెనర్జీ- సభ్యులు
శ్రీమతి కె. అనూరాధ- సభ్యులు
శ్రీ భూమనపల్లి విజయభాస్కర్‌రెడ్డి- సభ్యులు
డా॥ శ్రీమతి తులసీ భారత్ భూషణ్,
సభ్య-కార్యదర్శి

**Coordination**

Dr. Smt. Thulasi Bharat Bhushan
Special Officer, Telugu

**ప్రధాన సమన్వయకులు**

డా॥ శ్రీమతి తులసీ భారత్ భూషణ్,
విశేషాధికారిణి- తెలుగు,
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి
మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన
సంస్థ, పుణె.

**Cover**
Sri Yashvant Deshmukh
**Illustrations**
Sri Bhatu Bagale, Sri Ganduri Srinivas,
Sri Yashvant Deshmukh

**ముఖచిత్రం:**
శ్రీ యశ్వంత్ దేశ్‌ముఖ్
**చిత్రములు:**
శ్రీ భటు బాగలే
శ్రీ గండూరి శ్రీనివాస్
శ్రీ యశ్వంత్ దేశ్‌ముఖ్

**Telugu Language**

Smt. V. Rajeshwari
Sri. K. Y. Kondanna
Smt A.S. Yadav
Smt. Laxmi Prasad Chalasani
Sri Rajkumar Mutyalvar
Sri Mallesham Krishnahari Bethi

**తెలుగు భాషా అధ్యయన మండలి**

శ్రీమతి వి. రాజేశ్వరి
శ్రీ కె.వై. కొండన్న
శ్రీమతి ఎ. ఎస్. యాదవ్
శ్రీమతి లక్ష్మీ ప్రసాద్ చలసాని
శ్రీ రాజ్‌కుమార్ ముత్యాల్‌వార్
శ్రీ మల్లేశం కృష్ణహరి బేతి

**Publisher**

**Sri Vivek Uttam Gosavi**
Controller

**ప్రకాశకులు**

శ్రీ వివేక్ ఉత్తం గోసావి
నియంత్రకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి
మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ,
ప్రభాదేవి, ముంబయి-25

**Type Setting**
Quintex, Mumabi

**అక్షరకూర్పు**
క్వింటెక్స్, ముంబయి

**Production**

**Sri Sachchitanand Afle**
Chief production officer
**Sri Sandip Ajgaonkar**
Production officer

**నిర్మితి :**
శ్రీ సచ్చితానంద అఫ్లే
ముఖ్య నిర్మితి అధికారి
శ్రీ సందీప్ అజ్‌గావ్‌కర్
నిర్మితి అధికారి

Paper: 70 GSM Creamwave
**కాగితము :**

Print Order No. N/PB/2022-23/QTY.
**ముద్రణాదేశము :**

Printer : -M/s
**ముద్రణ :**

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ** నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# ప్రస్తావన

ప్రియమైన విద్యార్థి మిత్రులారా!

మీ అందరికి 8వ తరగతిలోకి స్వాగతం. మహారాష్ట్రలో ఉంటూ తెలుగు భాషను అభ్యసిస్తున్న మీ కొరకు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఈ పుస్తకం రూపొందింపబడినది. చక్కని పాఠ్యాంశాలు, చిత్రాలతో ఆకర్షణీయంగా తయారు చేయబడిన ఈ 8వ తరగతి 'సరళ భారతి' పాఠ్యపుస్తకమును మీకందించుచున్నందులకు మిక్కిలి ఆనందించుచున్నాము.

ఈ పుస్తకం తెలుగు భాషను సులభంగా అవగతం చేసుకుంటూ, భాషను పటిష్టం చేసుకోవడానికి, నిత్య జీవితంలో శ్రవణ, భాషణ–సంభాషణ, పఠన, లేఖనాలకు ఎటువంటి అంతరాయం లేకుండా ప్రభావవంతంగా ఉపయోగించుటకు వీలుగా తయారుచేయబడినది. కావున మహారాష్ట్రలో ఉంటూ కూడా తెలుగు భాషను అభ్యసించే చక్కని అవకాశాన్ని మక్కువతో అందిపుచ్చుకున్న మీకు ఈ పుస్తకం ఖచ్చితంగా ఉపయోగపడగలదని భావిస్తున్నాము. ఈ పాఠ్యపుస్తకంలోని 'వినండి–సంభాషించండి', 'చదవండి–ఆలోచించండి–రాయండి' 'అల్లికలు', 'కృత్యాలు' మొదలగునవి ఆహ్లాదకరంగా ఉండి భాషాభివృద్ధిని, భాషా కౌశల్యాల ప్రాప్తిని కలిగించే విధంగా తీర్చిదిద్దబడ్డాయి. అంతేగాక దీక్షా యాప్ ద్వారా, క్యు.ఆర్. కోడ్ మూలంగా ప్రతి పాఠానికి సంబంధించిన అదనపు ఉపయుక్త దృశ్య–శ్రవణ సాహిత్యం లభిస్తుంది. అది మీ అధ్యయనానికి తప్పక ఉపయోగపడగలదు.

ఈ పాఠ్యపుస్తకాన్ని ఆనందంగా అభ్యసించండి. దీనిని గురించిన మీ భావనలు, అభిప్రాయాలను మాకు తెలియజేయండి. మీ అందరికి శుభాభినందనలు.

(డా॥ సునిల్ మగర్)
**సంచాలకులు**
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి
మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె–4

స్థలం : పుణె
తేది : 18 ఏప్రిల్ 2018, అక్షయ తృతీయ
భారతీయ సౌరమాన:
28 చైత్రం 1940.

## భాషావిషయ అధ్యయన ఫలితాలు- 8వ తరగతి (తెలుగు-సంయుక్త భాష)

| అధ్యయన-అధ్యాపన ప్రక్రియ | అధ్యయన ఫలితాలు |
|---|---|
| **విద్యార్థులందరికి(విభిన్నంగాసమర్థులైన పిల్లలతో సహా) వ్యక్తిగతంగా, జట్టులలో కృత్యాలు చేయు అవకాశం, ప్రోత్సాహం లభించుటకు**<br>• తమ భాషలో మాట్లాడుటకు, చర్చించుటకు అలాగే విశ్లేషించుటకు అవకాశం ఇవ్వాలి.<br>• ఏదేని విషయాన్ని అర్థం చేసుకొనునపుడు ప్రత్యక్ష జీవనంతో అన్వయించుటకు అవకాశం ఇవ్వాలి.<br>• ఉపయోగించెడి భాషలోని సూక్ష్మభేదాలను గురించి చర్చించుటకు అవకాశం ఇవ్వాలి.<br>• జట్టులలో కృత్యాలు చేయునపుడు ఒకరి పనుల గురించి మరొకరు చర్చించుట, అభిప్రాయాలను ఇచ్చి - పుచ్చుకొనుట, ప్రశ్నలు అడుగుటకు స్వేచ్ఛనివ్వాలి.<br>• తమ పరిసరాలు, కాలం మరియు సమాజంతో సంబంధం కల్గిన వివిధ సాహిత్యాలను చదువుటకు మరియు వాటిని గూర్చి చర్చించుటకు అవకాశం కల్పించాలి.<br>• తమ భాషను చదువునపుడు, రాయునపుడు సందర్భంలోని క్రియలు కూడా ఏర్పాటు చేయాలి. ఉదా. పదక్రీడలు, కవితలు, గేయాలు, హాస్యం, లేఖ, గడినుడి మొదలగునవి.<br>• క్రియాశీలంగా, జాగరూకతగా తయారుచేసిన సాహిత్యం (ఉదా-వార్తాపత్రికలు, సినిమాలు, దృశ్య-శ్రవణ (ఆడియో - వీడియో) సాహిత్యాలు చూచుటకు, వినుటకు, చదువుటకు, రాయుటకు అవకాశం ఇవ్వాలి.<br>• ఊహాశక్తి మరియు సృజనశీలతను అభివృద్ధి పరచుటకు అభినయం, మూకాభినయం, కవితలు, సృజనాత్మకలేఖనం, వివిధ సంభాషణలు ఏర్పాటు చేయాలి.<br>• గోడపత్రికలను (వాల్ పోస్టర్) తయారు చేయుటకు ప్రోత్సహించాలి. | **అధ్యయనార్థి/విద్యార్థి**<br>08.LN.01 వివిధ విషయాలకు సంబంధించిన వివిధ రకాల సాహిత్యం చదివి చర్చిస్తారు. ఉదా- పాఠ్యపుస్తకంలోని ఏదేని పక్షులకు సంబంధించిన వివరాలు చదివి, పక్షులకు సంబంధించి రాసిన పుస్తకాలు చదువుతారు మరియు చర్చిస్తారు.<br>08.LN.02 తెలుగు భాషలోని వివిధ రకాల సాహిత్యం (వార్తాపత్రికలు, మాస పత్రికలు, కథలు, ఇంటర్‌నెట్‌లో లభించే సాహిత్యం) అవగాహన పూర్వకంగా చదివి ఆ విషయాన్ని గూర్చి అందులోని సామాజిక విలువల గూర్చి మౌఖిక లిఖిత రూపంలో ప్రతిస్పందన వ్యక్తపరుస్తారు.<br>08.LN.03 చదివిన సాహిత్యం గురించి తమ ఇష్టాయిష్టాలు, అభిప్రాయం, నిర్ధారణలను ఆలోచించి, అధిక అవగాహన కొరకు ప్రశ్నలు అడుగుతారు. చర్చిస్తారు.<br>08.LN.04 తమ పరిసరాలలోని వివిధ మాండలికాల జానపదకథలు, జానపదగేయాలు మొదలగు వాటి గురించిన సమాచారం చెబుతారు.<br>08.LN.05 అపరిచితమైన అంశాలు మరియు పరిస్థితులను ఊహిస్తారు. వాటి గురించి మనసులో కలిగే ప్రతి స్పందన, ఆలోచనలు వీటిని గూర్చి చెబుతారు. రాస్తారు.<br>08.LN.06 వివిధ సంవేదనశీల అంశాల (ఉదా- సంస్కృతి సంప్రదాయాలు, ఆచారవ్యవహారాలు)గురించి తమ మిత్రులు, ఉపాధ్యాయులు మరియు కుటుంబం లోని సభ్యులను ప్రశ్నలు అడుగుతారు. (ఉదా - తమ పరిసరాలలోని వ్యక్తులు పండుగలు జరుపుకొను పద్ధతులపై చర్చించుట.<br>08.LN.07 వివిధ రకాల సాహిత్యం, ఉదా - కథలు, కవితలు, ఆర్టికల్స్ నివేదికలు, వృత్తాంతాలు, వ్యంగ్య చిత్రాలు, వ్యాసాలు మొదలగు వాటిని సూక్ష్మంగా పఠించి వాటి గురించి నిర్ధారణకు వస్తారు, విశ్లేషిస్తారు, వాటిలోని ముఖ్యాంశాలను శోధిస్తారు.<br>08.LN.08 చదివిన సాహిత్యంలోని కొత్త పదాలు, జాతీయాలు, సామెతలు, సుభాషితాలు మొదలగువాటిని అర్థం, అవగాహన చేసుకొని ఆస్వాదిస్తారు.<br>08.LN.09 పాఠ్యాంశాలను అభ్యసించునపుడు అవసరాన్నిబట్టి సహాధ్యాయుడు/ఉపాధ్యాయుల సహాయంతో ఉపయుక్తమైన సందర్భసాహిత్యాలను (నిఘంటువు, విజ్ఞాన సర్వస్వాలు, ఇంటర్‌నెట్) లేక ఇతర పుస్తకాల సహాయం తీసుకొంటారు.<br>08.LN.10 కథ, కవిత, ప్రకటన మొ.. వివిధ రకాల సాహిత్యాలను చదువుచున్నపుడు వాటిని గూర్చి మౌఖిక, లిఖిత రూపంలో ఆలోచనలను వ్యక్తపరుస్తారు.<br>08.LN.11 సొంత అనుభవాలు సొంత భాషాశైలిలో రాస్తారు. |

## ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు.......

సమర్థులైన భావిపౌరులను తయారు చేయడమే విద్యావ్యవస్థ ముఖ్యోద్దేశ్యము. కావున అట్టి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, దానిని సాధించుటలో భాషకు అపారమైన ప్రాముఖ్యత కలదు. ఏ సమాజ సంస్కృతి అయినా వారి భాష ద్వారా ప్రతిబింబిస్తుంది. భాష సంస్కృతులు విడదీయరానివి. సంస్కృతి ద్వారా ప్రాప్తించే విలువలు చక్కని సమాజానికి మూలస్తంభాలు. కావున అట్టి భాషాధ్యయనం ద్వారా విద్యార్థులు, ఆశించిన అధ్యయన ఫలితాలను పొందుట తద్వారా వారి భాషావికాసము జరుగుటపై భాషా ఉపాధ్యాయులు దృష్టిని కేంద్రీకరించవలసి యున్నది.

ప్రస్తుత పాఠ్యపుస్తకము జ్ఞాననిర్మితి సిద్ధాంతము అనుసరించి కృత్య ప్రాధాన్యంగా రూపొందించబడినది. కావున విద్యార్థులను కంఠస్థం నుండి– అవగాహన, అభివ్యక్తీకరణ వైపుకు మరల్చి ఆనందదాయకంగా భాషాధ్యయనం చేయునట్లు తద్వారా ఆర్జించిన భాషాజ్ఞానాన్ని వివిధ సందర్భాలకు, రంగాలకు అన్వయించుకొనే విధంగా తీర్చిదిద్దాలి.

పాఠ్యపుస్తకంలోని పద్యాలు, పాఠాలు, ఇతర అంశాలు వేటిని సాధించుటకు ఉద్దేశింపబడినవో భాషాధ్యయన సామర్థ్యాలు జీవన కౌశల్యాలు, నైతిక మానవీయ విలువలు, శాస్త్రీయ దృక్పథం మొ. గ్రహించి ఆ దృష్టితో బోధనా వ్యూహాలను ఎంపిక చేసుకొని అధ్యాపనం గావించుట ఎంతేని అవసరం.

1. పాఠ్యాంశాలతో అనుసంధానం కలిగిన అంశాలను చర్చించి, తెలుసుకొని ఆ పిదప పాఠంలోకి ప్రవేశించుట ద్వారా విద్యార్థులు ఇనుమడించిన ఉత్సాహంతో, ఉత్కంఠతో పాఠాన్ని చదువుట/వినుట జరుగుతుంది. ఆ సౌలభ్యం కోసం **'నేపథ్యం'** అను శీర్షిక ఇవ్వబడింది. దానిని మీరు, విద్యార్థులు చక్కగా ఉపయోగించుకొనగలరు.

2. సౌలభ్యం కొరకు అచ్చటచ్చట కృత్యాల (స్వరూప) నమూనాలు ఇవ్వడం జరిగింది. కాని ఆవశ్యకతానుసారం పెక్కింటిని రూపొందించుకొనుట, మార్పులు–చేర్పులు చేసికొనుట చేయగలరు.

3. కొత్త, పాతలు మేలు కలయికగా కూర్చబడిన పాఠ్యాంశాలను **ప్రాచీన– ప్రస్తుత** విషయాలతో అనుసంధానం చేస్తూ అదేవిధంగా ఇతర విషయాలతో **సహ సంబంధాన్ని** కూరుస్తూ బోధించినచో పాఠశాలవిద్య విద్యార్థుల మనస్సులో హత్తుకుంటుంది. నిజజీవితంలో ఉపయోగపడుతుంది.

4. పాఠ్యాంశాలు మరియు ఇతర విషయాల గురించి విద్యార్థులు తమ సొంత అభిప్రాయాలు ప్రకటించే అవకాశం కల్పించాలి. వారి భావాలను ఖండించడం, విభేదించడం చేయరాదు. విద్యార్థులు విషయాన్ని బహుకోణాల్లో ఆలోచించి విశ్లేషించేలా అవకాశం కల్పించాలి. ఆ విధంగా సమస్యలను వారే పరిష్కరించుకొని, ఒత్తిడికి లోనుగాకుండునట్లు తర్ఫీదు నివ్వాలి.

5. తెలుగు భాషాసౌందర్యాన్ని, మాధుర్యాన్ని, ఆస్వాదించే ప్రేరణ, భాషలో గమ్మత్తును తెలుసుకొని ఆనందించే ఆవకాశం కల్పించి తద్వారా మాతృభాషపై మమకారం పెంపొందించుట చేయవచ్చు.

6. పఠనం అనేది చక్కని అభిరుచి. దానిని పెంపొందించాలనే దృష్టితో 'గ్రంథాలయ సమయం' అచ్చటచ్చట చేర్చబడింది. అది ప్రత్యక్షంగా తప్పక అమలు జరిగే విధంగా చూడాలి. అందులకుగాను పత్రికల కత్తిరింపులను, అంతర్జాలాన్ని ఉపయోగించుచూ సునాయాసంగా సాధ్యపరచవచ్చు.

# విషయ సూచిక



## పద్యభాగం



| క్రమ సంఖ్య | పాఠం పేరు | రచయిత/కవి పేరు | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | తేనెల తేటల మాటలతో | శ్రీ ఇంద్రగంటి శ్రీకాంత్ శర్మ | 1 |
| 2. | గడ్డిపూలు | శ్రీ కవి కొండల వేంకటరావు | 4 |
| 3. | చెలిమి విలువ | శ్రీ రెడ్డి రాఘవయ్య | 7 |
| 4. | ఇంద్ర ధనుస్సు | కీ.శే. సమతారావు | 12 |
| 5. | నివాళి | కీ.శే. గిడుగు రాజేశ్వరరావు | 15 |
| 6. | శతక పద్యాలు | డా॥ కరుణశ్రీ | 18 |





## గద్యభాగం



| | | | |
|---|---|---|---|
| 1. | ఒత్తిడి తగ్గించుకునే విద్య నేర్చుకోండి | డా॥ బి.వి. పట్టాభిరామ్ | 21 |
| 2. | బావికప్ప–సముద్రపుకప్ప | | 25 |
| 3. | రాఖీ పండుగ | | 28 |
| 4. | వొచ్చినవేంది? పోతున్నవేంది? | శ్రీ పెండెం జగదీశ్వర్ | 31 |
| 5. | సేంద్రియ సేద్యం | డా॥ వి.ఆర్. శర్మ | 34 |
| 6. | చప్పట్లు కొట్టండి | శ్రీ పుట్టగుంట సురేష్ కుమార్ | 37 |
| 7. | సైకిలు (ఆత్మకథ) | | 39 |
| 8. | యే ఆవ్ రా బావా ? | | 41 |

# 1. తేనెల తేటల మాటలతో

పద్యభాగం

**నేపథ్యం:**

జతపరచండి.

| | |
|---|---|
| మహాత్మా గాంధీ | చాచాజీ |
| జవహర్‌లాల్ నెహ్రూ | మన్నెం వీరుడు |
| అల్లూరి సీతారామరాజు | జాతిపిత |
| బాలగంగాధర్ తిలక్ | నేతాజీ |
| సుభాష్ చంద్రబోస్ | లోకమాన్య |

పల్లవి తేనెల తేటల మాటలతో
మన దేశమాతనే కొలిచెదమా
భావం, భాష్యం చూసుకొని
సుఖజీవనయానం చేయుదమా || తేనెల || 1

చ|| సాగరమేఖల చుట్టుకొని
సురగంగ చీరగా మలచుకొని
స్వేచ్ఛాగానం పాడుకొని
మన దేవికి ఇవ్వాలి హారతులు || తేనెల || 2

చ|| గంగజటాధర భావనలో
హిమశైల రూపమే నిలుపుకొని
గలగల పారే నదులన్ని
ఒక బృందగానమే చేస్తూ ఉంటే || తేనెల || 3

చ|| ఎందరొ వీరుల త్యాగఫలం
మన నేటి స్వేచ్ఛకు మూలబలం
వారందరిని తలుచుకొని
మన మానసవీధిని నిలుపుకొని || తేనెల || 4



**I. వినండి-సంభాషించండి.**

1. మన దేశానికి భారతదేశం అనే పేరెలా వచ్చింది?
2. హిమాలయ పర్వతాలు భారతదేశమునకు ఏ దిశలో కలవు?
3. దేశానికి స్వాతంత్ర్యం తేవడానికి ప్రాణాలిచ్చిన కొందరి నాయకుల పేర్లు తెలపండి.

**II. చదవండి-ఆలోచించండి-రాయండి.**

**అ. పదజాలాన్ని పెంపొందించుకుందాం. భావాలు తెలుసుకుందాం.**

హిమశైలం = హిమాలయ పర్వతం; భావన = ఆలోచన, తలంపు; యానం = గమనం, వెళ్ళడం; బృందగానం = సామూహికంగా పాడడం.

**ఆ. భావాలు:**

1. తియ్య తియ్యని స్వచ్ఛమైన మాటలతో మన భారతమాతను కొలిచెదము. భావం, భాష్యం (వ్యాఖ్యానం) కూర్చుకుని, సుఖమైన ప్రయాణం చేయుదము.

2. సముద్రపు మొలనూలు చుట్టుకొని, సురగంగను చీరగా ధరించి, స్వేచ్ఛాగీతం పాడుకొని, మన భారతమాతకు హారతులు ఇవ్వాలి.

3. తన ఝటాజూటంలో గంగను బంధించిన శివుని భావనలో హిమాలయ పర్వతరూపాన్నే నిలుపుకొని, గలగలపారే నదులన్నీ సమూహంగా పాడుతుంటే.

4. ఈనాటి మన స్వేచ్ఛకు మూలబలం ఎందరో వీరుల త్యాగ ఫలితం. వారందరిని మనము తలచుకొంటూ, మన మనోవీధి యందు వారిని నిలుపుకొనవలెను.

**III. కృత్యం:**

**పాఠ్యభాగంలోని కింది గేయ చరణాలను చదివి, సూచనానుసారం కృత్యాలు చేయండి.**

**అ. కింది అల్లికను పూరించండి.**

మన దేవికి హారతులు ఇవ్వవలసిన తీరు

పుట సంఖ్య 1లోని 2, 3, 4 గేయాలు

**ఆ. కింది పదాలకు సమానార్థకములను రాయండి.**

1) మేఖల = ____________ 2) హిమశైలం = ____________




**ఇ. స్వీయస్పందన :**

మన స్వేచ్ఛకు మూలబలం అయిన వారిని ఏ విధంగా స్మరించుకొనవలెనో మీ సొంతమాటల్లో రాయండి.

**IV. వినండి-ఆలోచించండి/చర్చించండి-రాయండి.**

**అ. కింది ఖాళీలను తగిన పదాలతో పూరించండి.**

1. మన నేటి ____________కు మూలబలం.
2. ____________ జీవనయానం చేయుదమా.
3. ____________ రూపమే నిలుపుకొని.
4. మన దేవికి ఇవ్వాలి ____________

**ఆ. జవాబులు రాయండి.**

1. మన నేటి స్వేచ్ఛకు ఎవరు మూలబలం?
2. మనం హారతులు ఎవరికి ఇవ్వాలి?
3. బృందగానం ఎలా చేస్తున్నారు?

## V. స్వీయస్పందన

1. దేశమాతను ఎలా కొలువవలెనో మీ సొంతమాటల్లో రాయండి.
2. మన దేశ స్వాతంత్ర్యం కొరకు పోరాడిన నాయకులను గూర్చి మీ సొంతమాటల్లో రాయండి.

## VI. భాషావగాహన:

**అ. కింది వాక్యాలలో గుర్తింపబడిన ప్రత్యయాలు ఏ విభక్తులకు చెందినవో రాయండి.**

1. తేనెల తేటల మాటలతో ____
2. గంగ జటాధర భావనలో ____
3. మన మానస వీధిని నిలువుకొని ____

**ఆ. కింది పదాలను సొంతవాక్యాలలో ఉపయోగించండి.**

1. స్వేచ్ఛ
2. గలగల
3. త్యాగఫలం

**ఇ. కింది పదాలను విడదీసి రాయండి.**

1. వారందరిని = ____ + ____
2. నదులన్ని = ____ + ____

## VII. సృజనాత్మకత:

**గాంధీగారి ఉప్పు సత్యాగ్రహం గురించి అంతర్జాలంలో వెదకి రాయండి.**

**సంధి:**

స్వరము – అచ్చు

పూర్వస్వరము – మొదటి పదము చివరి అచ్చు

పరస్వరము – రెండవ పదములోని మొదటి అచ్చు

సూత్రము : పూర్వ పరస్వరంబులకు పరస్వరము ఏకాదేశమగుట సంధి అనబడు.

రాముడతడు = రాముడు + అతడు = పూర్వపదము అనగా మొదటి పదము (రాముడు) రెండవ పదాన్ని పరపదము అంటారు. 'అతడు' అన్నది పరపదము. దీనిలోని మొదటి అచ్చు 'అ'

పూర్వపదములోని 'ఉ' అను స్వరమునకు పరపదములోని 'అ' అను స్వరమునకు సంధి జరుగును.

అట్లు సంధి జరిగినపుడు పూర్వస్వరము తొలగిపోయి పరస్వరము మాత్రమే వచ్చుటను 'సంధి' అందురు.

రాముడు + అతడు – రాముడ్ + అతడు = రాముడతడు.

**నేనివి నేర్చుకున్నా:**

- భారతదేశ ఔన్నత్యం
- వీరుల త్యాగం

**ఉ.సూ:** స్వాతంత్ర్య సమరయోధుల జీవిత గాథలను విద్యార్థులకు తెలపండి.

**వి.సూ:** గొప్ప త్యాగవీరుల గాథలను ఉపాధ్యాయుల దగ్గరి నుండి తెలుసుకోవలెను.

I82H8U

# 2. గడ్డిపూలు

**నేపథ్యం:**

నేడు పిల్లల నుండి పెద్దల వరకు దాదాపుగా అందరం యాంత్రిక జీవనాన్ని గడుపుతున్నాం. కాస్త ప్రశాంతంగా చుట్టు ప్రక్కల పరిసరాలను కూడా గమనించకుండా పోతూ ఉంటాం. ఎప్పుడో ఒకసారి మాత్రం ఆటవిడుపుగా శీతల పర్వత ప్రాంతాలకో, ప్రకృతి విహారాలకో వెళతాం. అచ్చటి ప్రకృతి రమ్యతను చూచి ప్రశంసిస్తాం, ఆనందిస్తాం. కానీ మనం ప్రతిరోజూ కాస్తా తీరికగా చుట్టుపట్ల గమనిస్తే కూడా ఈ విధమైన ఆనందాన్ని పొందవచ్చు. అదెట్లో ఈ గేయం చదివి తెలుసుకుందాం.



దాక్కుని ఉంటాయ్
దాక్కుని ఉంటాయ్! దారంట గడ్డి ని
రుక్కుని వుంటాయి.
తలపగ రానిపూలు, పిలుపగ బోనిపూలు,
నిలుపగ లేని పూలు – దాక్కుని వుంటాయ్,
గ్రుక్కెడు వాననీళ్లకు పక్కున నవ్వుతాయి
లెక్కకు రావో లక్షే, చిక్కవు మాలనుగ్రుచ్చ
ఇక్కడ నక్కడ బచ్చ, జక్కన పూస్తాయి.

దాక్కుని చూస్తాయి! దారంటగడ్డి నిరుక్కుని కూస్తాయి!
ఒక్కడ నడుస్తువుంటే, చుక్కలు పొడుస్తూవుంటే
మక్కువ కూర్చోమంటాయి; ఎక్కడో, ఎందుకో! చెప్పవు,
దాక్కునివుంటాయి, దారంట గడ్డి నిరుక్కుని ఉంటాయి.
మంచుబిందువు పడిన ఎంచి భాష్పము విడిన
అంచుల గాస్తాయి, వంచక మోస్తాయి
దాక్కుని వుంటాయి, దారంట గడ్డిని
రుక్కుని వుంటాయి!

## I. వినండి–సంభాషించండి.

1. మీకు తెలిసిన పూల పేర్లు, అవి ఏ రంగులో ఉంటాయో చెప్పండి.
2. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారికి ఏ పూవనిన ఇష్టము? ఆ పువ్వును నెహ్రూగారు ఎచ్చట ధరించేవారు?
3. మన జాతీయ పుష్పం పేరేంటి?

## II. చదవండి–ఆలోచించండి–రాయండి.

### అ. పదజాలాన్ని పెంపొందించుకుందాం – భావం నేర్చుకుందాం.

మక్కువ = ఇష్టము; మాల = దండ; భాష్పము = నీటి ఆవిరి; దారి + అంట = దారి పొడవునా;
ఇరుక్కొని = క్రిక్కిరిసి; గ్రుక్కెడు = కొద్దిగా.

### ఆ. భావం:

గడ్డిపూలు దారి పొడవునా దాక్కొని ఉంటాయి. గడ్డియందు ఇరుక్కొని వుంటాయి. తలపుకురాని పూలు, ఆహ్వానించని పూలు, నిలబడలేని పూలు దాక్కొని ఉంటాయి. కొద్దిపాటి వాన నీళ్ళకే ఫక్కున నవ్వుతాయి. ఆ పూలు లక్షల కొలది వున్నప్పటికి లెక్కకురావు. ఆ పూలతో దండను గ్రుచ్చుటకు అవి చేతికి రావు. కాని అవి ఇక్కడ, అక్కడ అనకుండా, ఎక్కడైనా చక్కగా, పచ్చగా పూస్తాయి. ఆ గడ్డిపూలు దాక్కొని చూస్తాయి. దారి పొడవునా గడ్డియందు ఇరుక్కొని పిలుస్తాయి. దారి పొడవునా ఒక్కరూ నడుస్తుంటే, చుక్కలు పొడుస్తుంటే ఎంతో ఇష్టంగా కూర్చేమంటాయి. మరి ఎక్కడో, ఎందుకో చెప్పవు. ఆ గడ్డిపూల యందు మంచు బిందువు అంచులయందు పడినా వాటిని మోస్తాయి. ఆ గడ్డిపూలు దారి పొడవునా దాక్కొని వుంటాయి, గడ్డి యందు ఇరుక్కొని వుంటాయి.

## III. వినండి–చర్చించండి–రాయండి.


### అ. జవాబులు రాయండి.

1. గడ్డిపూలు ఉండుచోటు. 2. గడ్డిపూల ప్రాధాన్యత.

### ఆ. కింది గేయ చరణాలను సరైన క్రమంలో రాయండి.

గ్రుక్కెడు వాన నీళ్ళకు పక్కున నవ్వుతాయి.
మక్కువ కూర్చేమంటాయి; ఎక్కడో, ఎందుకో! చెప్పవు.
అంచులగాస్తాయి, వంచక మోస్తాయి.
ఇక్కడ నక్కడ బచ్చ, జక్కన పూస్తాయి.

### ఇ. అల్లిక




## IV. స్వీయస్పందన:

1. గడ్డిపూల లక్షణాలను గూర్చి మీ సొంతమాటల్లో రాయండి.
2. వివిధ రకాల పూలను సేకరించి, ఆ పూల ప్రయోజనాలను మీ సొంతమాటల్లో రాయండి.

## V. భాషావగాహన:

**కింది వాక్యాలు సామాన్య, సంయుక్తములలో ఏరకానికి చెందినవో రాయండి.**

1. గడ్డిపూలు దాక్కుని వుంటాయి. 2. గడ్డిపూలు ఇక్కడ నక్కడ బచ్చ, జక్కన పూస్తాయి.

## VI. సృజనాత్మకత

1. బతుకమ్మను వివిధ రకాల పూలతో ఎలా తయారు చేస్తారో రాయండి.
2. అన్ని శుభసందర్భాలలో మనము పూలనుపయోగిస్తాము– దీనిపై మీ అభిప్రాయాన్ని వ్యక్తం చేయండి.

## VII. లేఖననైపుణ్యాలు :

**కింద నిచ్చిన పరిచ్ఛేదమును చదివి 5 ప్రశ్నలను తయారుచేయండి.**

జ్ఞానసముపార్జన అనునది విద్యార్థుల ముఖ్య లక్ష్యము. దీనికి ఏకాగ్రత, మానసిక వికాసం అవసరం. వీటిని యోగసాధన వలన పొందవచ్చు. ఈ యోగమును గూర్చి తెలుపునది యోగశాస్త్రము. పతంజలి మహర్షి ఈ యోగశాస్త్రమును మొట్టమొదటిగా ప్రపంచమునకు అందించెను. శరీరమును, మనస్సును సమన్వయ పరచటమే 'యోగము'. యోగ శాస్త్రములోని ఒక భాగము ఆసనములు. ఇవి శరీరమునకు నిలకడను, ఆరోగ్యమును కలుగజేయును. శారీరక వ్యాధులను, మానసిక వ్యాధులను పోగొట్టును.

### భాషాభాగాలు

ఒకరితోనొకరు మాట్లాడుకొనుటకు మనకు భాష అవసరం. ఈ భాషలో అక్షరాలు, పదాలు, వాక్యాలుంటాయి.

పదము : కొన్ని అర్థవంతమైన అక్షరములు కలియగా ఏర్పడునది పదము. ఉదా: కమల

**క్ + అ = క; మ్ + అ = మ; ల్ + అ = ల = కమల అయినది.**

వాక్యము : అర్థవంతమైన పదము లేదా పదాల సముదాయము వాక్యము.

ఉదా. : నేను పాఠము చదువుచున్నాను.

ఈ భాష యొక్క భాగాలు భాషాభాగాలు. అవి ఐదు.

**1. నామ వాచకము, 2. సర్వనామము, 3. క్రియ, 4. విశేషణము, 5. అవ్యయము**

**1. నామవాచకము :** పేర్లను తెలుపు పదములు నామవాచకములు.

ఉదా. : హరి, ముంబయి, పులి, ఈగ, కాకి, పుస్తకము, బంగారము, చక్కెర, పాలము మొదలగునవి.

**2. సర్వనామము :** నామవాచకమునకు బదులుగా వాడబడు పదములు సర్వనామములు.

ఉదా : ఆమె, అతడు, నేను, నీవు, మీరు, మేము, అది, అవి, ఇది, వీరు, వారు, వాడు, వీడు మొదలగునవి.

**3. క్రియ :** పనిని తెలియజేయుపదము క్రియ.

ఉదా : చదువుచున్నది, పరుగెత్తుచున్నది, చదివెను, వచ్చెను, వెళ్ళిరి, వండెను, రాగలదు, వెళ్ళగలడు మొదలగునవి.

**4. విశేషణము :** నామవాచకము యొక్క గుణమును తెలియజేయుపదము విశేషణము.

ఉదా : తీపి పండు, మంచి బాలుడు, నల్లని గుర్రము, నాలుగు కాళ్ళు మొదలగునవి.

**5. అవ్యయము :** లింగ, వచన, విభక్తులు లేని పదాలను అవ్యయములు అందురు.

ఉదా : ఆహా, ఓహో, ఔరా, అక్కడ, అప్పుడు, సర్వత్రా! మొదలగునవి.

### నేనివి నేర్చుకున్నా:

- ప్రకృతిని, జీవవైవిధ్యాన్ని (Bio diversity) గౌరవించుట.
- భూమిపై గల చిన్ని చిన్ని ప్రకృతి అందాలను ఆస్వాదించుట.


**ఉ.సూ:** రకరకాల పువ్వుల గురించి అంతర్జాలంలో చూసి విద్యార్థులకు తెలపండి.

**వి.సూ:** శీతల పర్వత ప్రాంతాలలో లభించే రకరకాల సుందర పుష్పాల గురించి అంతర్జాలంలో చూసి తెలుసుకోండి.

I8BDAH

# 3. చెలిమి విలువ

**నేపథ్యం :-**




“దోస్తిని మించింది లేదు లోకాన
రత్నాల కంటె అది మిన్న తూకాన
మిత్రుడే కావాలి సుఖమున, శోకాన
అతడు లేకున్నచో నరకమే కాన”
– దాశరథి

మరి అలాంటి చెలిమి యొక్క విలువను ఇప్పుడు తెలుసుకుందాం.

ఊరిలోన జరుగుచున్న
తిరుణాళ్లను చూడగోరి
బాలుడొకడు మిత్రునితో
వెళ్లినాడు ఆ చోటికి... 1.

చక్కనైన శివుని బొమ్మ
చూసి భక్తి పెంపొందగ
ముచ్చటపడి తగిన వెలను
ఇచ్చి కొనెను ఆ బాలుడు 2.



తీర్థమంత తిరిగి చూచి
తిమిరమలము కొన్నంతనె
వింతలెల్ల జెప్పుకొనుచు
వచ్చు చుండినారు వారు 3.

వారు దూరమేగు సరికి
వీధి మలుపు తిరుగుచోట
వేగముతో బండి ఒకటి
వెనక నుండి వచ్చుచుండె... 4.




మాటలందు మునిగివారు
చూడ లేదు బండిరాక
ప్రక్కనున్న మిత్రుడపుడు
పడబోయెను బండి క్రింద... 5.

అపాయమ్ము గాంచినట్టి
ఆ బాలుడు బొమ్మ విసిరి
పారవేసి తన మిత్రుని
దూరముగా నెట్టినాడు.. 6.

బండి అంత దాటిపోయె..
గండమంత గడిచి పోయె.
ముక్కువతో కొన్న బొమ్మ
ముక్కలాయె రోడ్డు పైన 7.

బొమ్మ పగిలి నందుకతడు
ఏమాత్రం ఏడ్వలేదు
అమ్మ కొట్టు ననుచు మదిని
అధైర్యమ్ము చెందలేదు.. 8.



అపాయమ్ము నుండి చెలుని
ఆదుకొంటి చాలనుచును...
సాగిపోయె మిత్రునితో
సరదాగా తన ఇంటికి... 9.

చిన్న నాడె సాహసమును
చూపి చెలుని రక్షించెను..
బాలలందర కత డొక్క
మేలు బాట చూపించెను.. 10.

నరేంద్రుడను పేరుతోడ
మురిపెముగా పెరిగినాడు
ఆధ్యాత్మిక తత్త్వమ్మును
అతడు బాగ ఎరిగినాడు 11.

పర దేశము లందాతడు
భరతవాణి వినిపించెను..
"వివేకానంద స్వామి"గ
విమలయశము గడియించెను... 12.

## I. వినండి-సంభాషించండి.

1. తిరుణాళ్ళను చూశావా? అక్కడ ఏమి జరుగుతుంది?
2. నీవు ఎటువంటి వారిని నీ మిత్రులుగా ఎంచుకొంటావు?
3. నీవు నీ మిత్రునకు ఎప్పుడైనా సహాయం చేశావా? వివరించు.

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### పదజాలం పెంపొందించుకుందాం.

వెల = ధర, తీర్థము = పుణ్య క్షేత్రము; తిమిరము + అలుముకొన్నంతనే = చీకటి వ్యాపించి నంతనే; ఏగుట = వెళ్ళుట; కాంచుట = చూచుట; గండము = ప్రమాదము; మక్కువ = ప్రేమ; మది = మనస్సు; చెలుడు = మిత్రుడు; ఆదుకొనుట = కాపాడుట; బాట = మార్గము; ఎరుగుట = తెలిసికొనుట; పర = ఇతర; వాణి = మాట; విమల = నిర్మలమైన, స్వచ్ఛమైన; యశము = కీర్తి; గడించుట = పొందుట.

## III. వినండి - చర్చించండి - రాయండి.

### అ. జవాబులు రాయండి.

1. బాలుడు తన మిత్రునితో వెళ్ళిన ప్రాంతము.
2. తిరుణాళ్ళలో బాలుడు కొన్న వస్తువు.
3. ప్రమాదాన్ని గ్రహించిన బాలుడు ఏమి చేశాడు?
4. బాలురకు నరేంద్రుడు చూపిన బాట.

### ఆ. ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.

1. చక్కనైన ___________ చూసె.
   అ) రబ్బరుబొమ్మ ఆ) చెక్కబొమ్మ ఇ) శివుని బొమ్మ
2. ___________ చెప్పుకొనుచు వచ్చుచుండినారు.
   అ) కథలెల్ల ఆ) వింతలెల్ల ఇ) కబురులెల్ల
3. మక్కువతో కొన్న ___________ ముక్కలాయె.
   అ) బండి ఆ) కడవ ఇ) బొమ్మ

ఇ. జతపరచండి.

| | | |
|---|---|---|
| 1. | అపాయమ్ము నుండి చెలుని | అ) గండమంత గడచిపోయెను |
| 2. | వేగముగ బండి యొకటి | ఆ) మేలుబాట చూపించెను. |
| 3. | బాలలందర కతడొక్క | ఇ) ఆదుకొంటి చాలనుచును |
| 4. | బండి అంత దాటిపోయెను | ఈ) వెనుక నుండి వచ్చుచుండె |

ఈ. ఆకృతి ఆధారంగా నాలుగు వాక్యాలు రాయండి.

బాలుడు మిత్రుని రక్షించిన విధం

బండి రాక గమనించుట | బొమ్మ విసిరి వేయుట | మిత్రుని దూరముగా నెట్టుట.

## IV. స్వీయ స్పందన

అ. రహదారిపై నడుస్తున్నపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలను గురించి 10 వాక్యాలు రాయండి.

ఆ. వరద బాధితులకు ఎటువంటి సహాయ, సహకారాలను అందించగలరో రాయండి.

## V. భాషావగాహన

అ. కింది వాక్యాలలో గుర్తించబడిన పదాలు ఏ భాషాభాగాలో తెలపండి.

1. బాలుడొకడు మిత్రునితో వెళ్ళినాడు. [ ]
2. వచ్చుచుండినారు వారు. [ ]
3. పడబోయెను బండి క్రింద [ ]
4. మిత్రుని దూరంగా నెట్టినాడు. [ ]

ఆ. కింది పదాలను విడదీసి రాయండి.

1. తీర్థమంత = [ ] + [ ]
2. వింతలెల్ల = [ ] + [ ]
3. కాంచినట్టి = [ ] + [ ]
4. బాలలందరు = [ ] + [ ]
5. తిమిరములముకొను = [ ] + [ ]

ఇ. వాక్యాంగములను గుర్తించి రాయండి.

| | | కర్త | కర్మ | క్రియ |
|---|---|---|---|---|
| 1. | బాలుడు మిత్రునితో వెళ్ళినాడు. | | | |
| 2. | మిత్రుడు బండి క్రింద పడబోయెను. | | | |
| 3. | మిత్రుని బాలుడు దూరంగా నెట్టినాడు. | | | |
| 4. | భరతవాణిని వివేకానందుడు వినిపించెను. | | | |

## VI. సృజనాత్మకత

1. గేయాలను చదివి సొంతంగా భావాలను రాయండి.
2. ఏదేని సంఘటనపై గేయరచన గావించండి.

## VII. లేఖన నైపుణ్యాలు:

1. నీవు చూసిన ప్రమాదరకర సంఘటనను గురించి మిత్రునకు లేఖ రాయుము.
2. మీ మిత్రుడు ఆపదలో నీకేవిధంగా సహాయం చేసినది మీ సోదరునకు లేఖ రాయుము.
3. కింది ఆంగ్ల పొడుపు కథలను తెలుగులోకి అనువదించండి, సమాధానం రాయండి.

I have wings
But I am not a bird
I am small and colourful
I fly on flower plants
I use to be a cater Pillar
I am a ........

I am a small insect
I have eight legs
I Knit my web,
and catch my food
Who Am I...... ?

విద్యార్థులారా! కిందటి తరగతిలో విభక్తులు – ప్రత్యయాలు నేర్చుకున్నారు కదా! వాటిని మరోసారి మననం చేసుకోండి. రెండు పదాల మధ్య సంబంధాలను తెలియజేయు వర్ణములు లేదా వర్ణ సముదాయమును 'విభక్తులు' అని అంటారు. ఈ విభక్తులు ఎనిమిది రకాలు అవి.

### విభక్తులు

| | విభక్తులు | ప్రత్యయాలు |
|---|---|---|
| 1 | ప్రథమా విభక్తి | డు, ము, వు, లు |
| 2 | ద్వితీయా విభక్తి | నిన్, నున్, లన్, కూర్చి, గురించి |
| 3 | తృతీయా విభక్తి | చేతన్, చేన్, తోడన్, తోన్ |
| 4 | చతుర్థీ విభక్తి | కొఱకున్, కై |
| 5 | పంచమీ విభక్తి | వలనన్, కంటెన్, పట్టి |
| 6 | షష్ఠీ విభక్తి | కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్ |
| 7 | సప్తమీ విభక్తి | అందున్, నన్ |
| 8 | సంబోధన ప్రథమా విభక్తి | ఓ, ఓయి, ఓరి, ఓసి |

### నేనివి నేర్చుకున్నా :

- సమయస్ఫూర్తితో పనులు చేయుట.
- ఆపదలో ఉన్న వారికి సహాయపడు విధము.

ఉ.సూ.: మిత్రలాభము, మిత్రభేదముల కథలను చదివి విద్యార్థులకు తెలపండి.
వి.సూ.: స్నేహం యొక్క గొప్పతనాన్ని మీ స్నేహితులతో చర్చించండి.


I8K9C5

# 4. ఇంద్రధనుస్సు

**నేపథ్యం:**

- VIBGYOR-అను సంక్షిప్త రూపాన్ని దేనిని జ్ఞాపకం ఉంచుకోవడానికి వాడతారు.
- కింది అక్షరాల విస్తార రూపాలు రాయండి

| V | I | B | G | Y | O | R |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |



ఎంత చక్కని ధనుస్సు! ఏడు రంగుల ధనుస్సు!
ఎంత జూచిన మనసు తనివి తీరని ధనుస్సు!
మింటికి మంటికి ఒకటిగా నిలిచింది
అవని ఆకాశముల వంతెనై వెలసింది॥ 1

అర్జునుని గర్జించు గాండీవమా కాదు
రాముండు విరిచిన శివధనుస్సా కాదు
ఇంత వింతగు ధనుస్సు ఈ జగతిలో లేదు
వింతపురుషుండెవరో మింట సంధించాడు॥ 2

ఏ లోహ నిర్మితమో; ఏ వింత తంత్రమో
నారి జాడయో లేదు; బాణమా కనరాదు
ఏ రీతి వంగెనో ఎరుగజాలము విల్లు
ఆకాశమంతటను అలముకొన్నది సొంపు॥ 3

విల్లు విరిసినచాలు వానల్లు కొనసాగు
విల్లు వెలసినచాలు జల్లువానలు ఆగు
వానరాకడ విల్లు, వానపోకడ విల్లు
విలువల్లు గల విల్లు సొగసులకు పుట్టిల్లు॥ 4

ఇంద్రజాలంబనుచు, హరివిల్లిదే యనుచు
కట్టుకథలెన్నెన్నొ పుట్టు కొనివచ్చాయి
ఇంద్రజాలముకాదు; కాదోయి హరివిల్లు
సూరీడు కిరణాల ఘనగారడీ విల్లు॥ 5

అందాలు చిందించు అంబరపు సిగపువ్వు
ఆనంద మొలికించు గగనభామిని నవ్వు
ఏమైన కానిండు అది జగత్తుకు నిండు
మనసార తిలకించి మురిసెదము రారండు॥ 6

## I. వినండి-సంభాషించండి.

1. మీరెప్పుడైనా ఇంద్రధనుస్సును చూశారా?
2. ఇంద్రధనుస్సు ఎప్పుడు, ఎక్కడ కన్పించును?
3. ఇంద్రధనుస్సులో ఎన్ని రంగులుంటాయి?
4. ఇంద్రధనుస్సులోని రంగుల పేర్లు చెప్పండి.

## II. పదజాలం పెంపొందించుకుందాం – భావాలు నేర్చుకుందాం.

### అ. అర్థాలు :

ధనుస్సు = విల్లు, ధనువు; తనివి = తృప్తి; మిన్ను = ఆకాశము; మన్ను = భూమి, మట్టి; అవని = భూమి, నేల; గర్జించు = అరుచు, మేఘం ధ్వని చేయు; పెద్ద ధ్వనిచేయు; జగతి = ప్రపంచము; సంధించుట = ఎక్కుపెట్టుట; నారి = వింటి అల్లెత్రాడు; రీతి = పద్ధతి; అలముకొను = వ్యాపించు, ప్రసరించు, ఆక్రమించు; సొంపు = అందం; వన్నె; ఇంద్రజాలము = కనికట్టు; హరివిల్లు = విష్ణుచాపము (పరశురాముని); అంబరము = ఆకాశము;

### ఆ. భావాలు :-

1. ఇంద్రధనుస్సు ఏడు రంగులతో కూడిన చక్కని ధనుస్సు. భూమిని, ఆకాశమును కలుపుతూ వంతెనవలె నిలిచినట్టి ఈ ధనువును ఎంత చూచినా తనివి తీరదు.
2. ఈ గర్జించునట్టి ధనుస్సు అర్జునుని గాండీవముకాదు. రామచంద్రుడు విరిచిన శివధనువు కూడా కాదు. ఇటువంటి వింతయైన ధనువు ఈ జగత్తులోనే లేదు. వింత పురుషుడెవరో ఆకాశంలో ధనువు ఎక్కుపెట్టినట్లు కనిపించును.
3. ఇంద్రధనుస్సు ఏలోహముతోనూ నిర్మించబడినది కాదు. ఏ వింత తంత్రశక్తులతో ఏర్పడినది కాదు. అల్లెత్రాడు అన్నది లేదు. ధనువు నెక్కుపెట్టు బాణము కనిపించదు. ఆకాశమంతా వ్యాపించి అందాన్ని గొలుపు ఆ విల్లు ఎట్లు వంగియున్నదో తెలియరాదు.
4. వానజల్లు కురియునపుడు ఇంద్రధనుస్సు వెలయును. వాన ఆగిపోగా ధనుస్సు తొలగిపోవును. వాన వచ్చునపుడు, పోవునపుడు వెలయు ఈ ధనుస్సు అందాలకు పుట్టినిల్లు.
5. ఆకాశంలో ఏర్పడే ఇంద్రధనుస్సు కనికట్టు (ఇంద్రజాలం) అని, హరివిల్లు అని కథలెన్నోవున్నాయి కాని ఇది కనికట్టు కాదు, హరివిల్లు కాదు. సూర్యకిరణాల గారడీవల్లే ఏర్పడినదీ (విల్లు) ఇంద్రధనుస్సు.
6. ఆకాశమునందలి ఇంద్రధనుస్సు అందాలను చిందించు సిగపువ్వు వంటిది. ఆనందాన్ని ఒలికించు గగనభామిని నవ్వువంటిది. ఏమైనా కానివ్వండి. అది ప్రపంచానికి నిండుదనాన్నిస్తుంది. మనసారా చూచి సంతోషించెదము రారండి.

## III. కృత్యం:

**కింది పద్యాలను చదివి సూచనానుసారం కృత్యాలను చేయండి.**

### అ. కింది పద్యపాదాలను సరైన క్రమంలో రాయండి.

నారి జాడయెలేదు, బాణమూ కనరాదు
ఆకాశమంతటను అలముకొన్నది సొంపు
ఏలోహనిర్మితమొ, ఏవింత తంత్రమో
ఏరీతి వంగెనో ఎరగజాలము విల్లు




పుట సంఖ్య 12లోని 1, 2, 3 పద్యాలు

ఆ. కింది పదములకు సమానార్థకములను రాయండి.

1. తనివి = [ ] 2. మిన్ను = [ ]

ఇ. స్వీయస్పందన.

ఆకాశములోని ఇంద్రధనుస్సును గురించి మీ సొంతమాటల్లో వర్ణించి రాయండి.

## IV. వినండి–చర్చించండి–రాయండి.

అ. జవాబులు రాయండి.

1. అర్జునుని ధనుస్సు పేరు
2. వానలెపుడు కొనసాగును.
3. ఇంద్రధనుస్సుపై పుట్టుకొచ్చిన కథలు.
4. ఇంద్రధనుస్సు అందరికి ఆనందాన్ని కలిగించు విధము.

ఆ. కింది ఖాళీలను సరైన పదములతో పూరించండి.

1. అర్జునుని గర్జించు ___________ కాదు
2. నారి జాడయె లేదు, ___________ కనరాదు.
3. వాన రాకడ విల్లు, ___________ విల్లు.
4. సూరీడు కిరణాల ___________ విల్లు.

## V. భాషావగాహన

అ. వాచకాలు గుర్తించండి.

1. ధనుస్సు = [ ] 2. అర్జునుడు = [ ] 3. లోహము = [ ] 4. పురుషుడు = [ ]

ఆ. కింది పదాలను సొంత వాక్యాలలో ఉపయోగించి రాయండి.

1. గర్జించు 2. అలముకొను

ఇ. కింద గుర్తింపబడిన ప్రత్యయములు ఏ విభక్తులకు చెందినవో రాయండి.

1. ఇంత వింతగు ధనుస్సు ఈ జగతిలో లేదు [ ]

అ) షష్ఠీవిభక్తి ఆ) తృతీయావిభక్తి ఇ) చతుర్థీవిభక్తి

2. ఆకాశమంతటను అలముకొన్నది సొంపు [ ]

అ) ప్రథమా విభక్తి ఆ) ద్వితీయా విభక్తి ఇ) పంచమీ విభక్తి

ఈ. కింది పదాలను కలిపి రాయండి.

1. వంతెన + ఐ = 2. కథలు + ఎన్నో = 3.వింత + అగు = 4) ఆనందము + ఒలికించు =

## VI. సృజనాత్మకత:

ఇంద్రధనుస్సు ఏర్పడిన తర్వాత ఆకాశమెట్లుండునో రాయండి.

## VII. లేఖననైపుణ్యాలు – అంశాల ఆధారంగా కథ

కింది అంశాల ఆధారంగా కథను రాసి, నీతిని తెల్పండి.

నక్క, కొంగ స్నేహం ___________ నక్క ఇంట్లో విందు ___________ పళ్ళెంలో పాయసం ___________ కొంగ తినలేకపోవుట ___________ కొంగ ఇంట్లో విందు ___________ కూజాలో పులుసు ___________ నక్క తినలేక పోవుట ___________ నీతి ___________

నేనివి తెలుసుకున్నా:

- ఇంద్రధనుస్సు నందలి రంగులు
- ఇంద్రధనుస్సు ఏర్పడు విధము.

ఉసూ.: ఇంద్రనుస్సులోని రంగులను గూర్చి విద్యార్థులచే చర్చింపచేయండి.

విసూ.: ఇంద్రధనుస్సు నందలి వివిధ రకాల చిత్రాలను అంతర్జాలం నుండి సేకరించండి.

I8U5D5

# 5. నివాళి

**నేపథ్యం :**

సంఘసేవ, దేశసేవ
చేసిన నారీమణులు

మహిళల అభ్యుదయానికి – మణి దీపం నీవు
దుర్గమ్మా! భరతావని – వరపుత్రివి నీవు...... || మ ||
అబలవు కావని స్త్రీలో
ఆత్మబలం నిలిపి
విద్యాదానం చేసిన
విశారదవు నీవు.. || మ ||



పదవులు బాధ్యత లెన్నో
పదిలంగా నెరపి
ప్రజాసేవలో బ్రతుకును
పండించితివమ్మా... || మ ||

తెలుగు వారి వాకిట్లో
మల్లియవై విరిసి
పరిమళాలు నలు దెసలకు
విరజిమ్మితివమ్మ... || మ ||



ఏకాగ్రత, కార్యదీక్ష
దేశభక్తి లోన
నీకు సాటి నీవే అని
నీ చరిత్ర సాక్షి || మ ||



## I. వినండి-సంభాషించండి.

1. మన దేశములో దేశ స్వాతంత్ర్యము కొరకు పోరాడిన స్త్రీలను గురించి సంభాషించండి.
2. స్త్రీలకు కూడా అన్ని రంగాలలో సమానహక్కులు కల్పించాలి-చర్చించండి.

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### అ. పదజాలం పెంపొందించుకుందాం-భావం తెలుసుకుందాం

మహిళలు = స్త్రీలు; అభ్యుదయము = అభివృద్ధి, మేలు; పరిమళము = సువాసన; పదిలము = జాగ్రత్త

### ఆ. భావం:

ఓ దుర్గమ్మా! స్త్రీల అభివృద్ధికి మణిదీపం వంటి దానవు నీవు. భరతభూమి వరపుత్రికవు నీవు. స్త్రీ శక్తిహీనురాలు కాదని, స్త్రీలో ఆత్మబలం నిలిపి, విద్యాదానం చేసిన విశారదవు. పదవులు, బాధ్యతలు ఎన్నో జాగ్రత్తగా నిర్వహించి, ప్రజాసేవలో బ్రతుకును పండించిన దానవు. తెలుగు ప్రజల వాకిట్లో మల్లెపూవై విరిసి సువాసనలు నాల్గు దిక్కులకు వ్యాపింపచేసిన దానవమ్మా నీవు. ఏకాగ్రత, కార్యదీక్ష, దేశభక్తి అనువాటియందు నీకు నీవేసాటి అని నీ చరిత్ర సాక్షిగా తెలియుచున్నది.

## III. వినండి-చర్చించండి-రాయండి.

### అ. జవాబులు రాయండి.

1. దేశభక్తిలో దుర్గాబాయి గారిని "నీకుసాటి నీవే" అని కవి ఎందుకన్నారో చర్చించండి.
2. దుర్గాబాయిగారు విద్యాదానం చేసిన విధం.

### ఆ. కింది ఖాళీలను కుండలీకరణంలో ఇచ్చిన పదాలను ఉపయోగించి పూరించండి.

(ప్రజాసేవ, దేశభక్తి, విశారదవు, పరిమళాలు)

1. ______________________ నలుదెసలకు విరజిమ్మితివమ్మా!
2. విద్యాదానం చేసిన ______________________ నీవు.
3. ______________________లో బ్రతుకును పండించితివమ్మా!
4. ______________________లోన నీకుసాటి నీవే.

## IV. స్వీయస్పందన

1. దుర్గాబాయి దేశ్‌ముఖ్ స్త్రీలను అబలవు కావని ఎట్లు సమర్థించెనో మీ సొంతవాక్యాల్లో రాయండి.
2. దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రజాసేవను గూర్చి మీ సొంతమాటల్లో రాయండి.

## V. భాషావగాహన

### అ. కింది పదాలను సొంత వాక్యాలలో ఉపయోగించండి.

1. **దేశభక్తి :** ______________________
2. **ఏకాగ్రత :** ______________________
3. **ప్రజాసేవ :** ______________________

### ఆ. కింద గీతగీసిన ప్రత్యయాలకు విభక్తులను రాయండి.

1. అబలవు కావని స్త్రీలో అమ్మ బలం నిలిపావు. [ ]
2. పరిమళాలు నలుదెసలకు విరజిమ్మితివమ్మా. [ ]
3. ప్రజాసేవలో బ్రతుకును పండించితివమ్మా. [ ]

### ఇ. కింది వాక్యాలు సామాన్య, సంయుక్తములలో ఏ రకానికి చెందినవో రాయండి.

1. ఏకాగ్రత, కార్యదీక్ష, దేశభక్తిలోన నీకుసాటి నీవే.
2. ప్రజాసేవలో బ్రతుకును పండించితివమ్మా.

## VI. లేఖన నైపుణ్యాలు: అధికార లేఖ

మీ ప్రాంతంలో పగిలిపోయిన మంచి నీటిపైపును మరమ్మత్తు (రిపేర్) చేయవలసినదిగా కోరుతూ, నీటి సరఫరా అధికారి, మున్సిపల్ కార్యాలయం, అంబర్‌నాథ్ వారికి కింది అంశాల ఆధారంగా లేఖ రాయండి.

అంశాలు:

- నీ చిరునామా, తేది
- అధికారి చిరునామా
  నీటి సరఫరా అధికారి,
  మున్సిపల్ కార్యాలయం,
  అంబర్‌నాథ్.
- సంబోధన
- విషయ వివరణ
- ముగింపు
- ధన్యవాదములు

### ప్రాజెక్టు : (జట్టుపని)

మడత పుస్తకం చేద్దాం

- చార్టు కాగితాన్ని పొడవుగా కత్తిరించండి.
- ఆ పట్టీని సమమైన విభాగాలుగా మడవండి.
- ఒక మడతలో ప్రఖ్యాత నారీమణి శ్రీమతి సావిత్రీబాయి ఫులే చిత్రాన్ని అంటించి పేరు రాయండి.
- పక్క మడతలో ఆమె వివరాలు రాయండి.

1. మహారాష్ట్ర సతారా జిల్లా నాయగావ్‌లో 1831 జనవరి 3న జన్మించింది.
2. ఈమె భర్త మహాత్మా జ్యోతీరావ్ ఫులే.
3. భర్తతో కలిసి 1848 వ సంవత్సరం పుణెలో బాలికల పాఠశాల ప్రారంభించారు. ఇది భారతదేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాల.
4. ఈమె భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు.

| | | | | |
|---|---|---|---|---|
| చిత్రం<br>పేరు : | 1 | 2 | 3 | 4 |

### నేనిది నేర్చుకున్నా:

నేను కూడా పెద్దయిన తరువాత దేశము కొరకు ఏమైనా చేయాలి.

**ఉ.సూ.:** స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఇతర స్త్రీలను గురించి విద్యార్థులకు వివరించండి.

**వి.సూ.:** భారతదేశ చరిత్రలోని వీరనారీమణులను గూర్చి చరిత్ర గ్రంథ పఠనము ద్వారా తెలుసుకోండి.

I941FF

# 6. శతక పద్యాలు

**నేపథ్యం:**

శతకం అంటే వంద, నూరు లేదా అంత కన్నా ఎక్కువ పద్యాలు గలది

శతక పద్యాలు, ముక్తకాలు వేటికవే స్వతంత్రాలు

**శతకం**

శతకం మొత్తం ఒకే రస ప్రధానంగా ఉంటుంది

ప్రతి పద్యం చివర ఒకే మకుటం (పదం/పాదం) పునరావృతమవుతుంది.
ఉదా. విశ్వదాభిరామ వినుర వేమ!

1. కష్టపెట్టబోకు కన్నతల్లి మనసు
నష్టపెట్టబోకు నాన్న పనులు
తల్లిదండ్రులన్న దైవసన్నిభులురా
లలిత సుగుణ జాల ! తెలుగు బాల!



2. పరుల కొరకె నదులు ప్రవహించు గోవులు
పాలనిచ్చు, చెట్లు పూలు పూయు
పరహితమ్ము కంటె పరమార్థమున్నదా
లలిత సుగుణ జాల! తెలుగు బాల!



3. బావి నీటిలోన ప్రతిబింబమును చూపి
సింహమును శశంబు సంహరించె
తగునుపాయమున్న తప్పున పాయమ్ము
లలిత సుగుణ జాల! తెలుగు బాల!



4. సాధు సంగమమున సామాన్యుడును కూడ
మంచి గుణములను గ్రహించుచుండు
పుష్పసౌరభము పొందదా దారంబు
లలిత సుగుణ జాల! తెలుగు బాల!



5. తనకు తగని పిచ్చి పనులకు పోనేల
అడుసు త్రొక్కి కాలు కడుగ నేల
కోతి మేకు పీకి కోల్పోయె ప్రాణాలు
లలిత సుగుణ జాల! తెలుగు బాల



6. కష్ట సాధ్యమైన కార్యమ్ము నెరవేర్చ
నైక మత్యమే మహాబలమ్ము
పావురములు వలను పైకెత్తు కొని పోవె
లలిత సుగుణ జాల! తెలుగు బాల!



## I. వినండి-సంభాషించండి.

1. శతకమనగా నేమి? శతకపద్య లక్షణాలేవి?
2. మీకు తెలిసిన కొన్ని శతకముల పేర్లను చెప్పండి.

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### పదజాలం పెంపొందించుకుందాం- భావాలు నేర్చుకుందాం.

1. దైవ సన్నిభులు = దైవంతో సమానులు.
   **భావం:** కన్నతల్లి మనసు ఎప్పుడూ కష్టపెట్టకూడదు. నాన్న పనులకు నష్టం కలిగించకూడదు. తల్లిదండ్రులంటే దేవుడితో సమానం.

2. పరులు = ఇతరులు; ప్రవహించు = పారు; గోవులు = ఆవులు; హితము = మేలు, మంచి
   **భావం:** నదులు ఇతరుల కోసమే ప్రవహిస్తాయి, ఆవులు ఇతరుల కోసం పాలు ఇస్తాయి. చెట్లు కూడా ఇతరుల కోసమే పూలు పూస్తాయి. తోటి వారికి మేలు చేయడం కన్నా మంచి పని లేదు.

3. ప్రతిబింబము = నీడ; శశం = కుందేలు; సంహరించె = చంపె; అపాయము = ఆపద
   **భావం:** బావినీటిలో నీడను చూపించి సింహాన్ని కుందేలు చంపేసింది. తగిన ఉపాయముంటే అపాయం తప్పుతుంది.

4. సంగమము = స్నేహము; సౌరభము = సువాసన;
   **భావం:** మంచి వాళ్ళతో స్నేహం వల్ల సామాన్యుడు కూడా మంచి గుణాల్ని గ్రహిస్తాడు. పూవులతో కూడిన దారానికి కూడా సువాసన లభిస్తుంది కదా!

5. అడుసు = బురద; కోల్పోవు = పోగొట్టుకొను
   **భావం:** బురదను తొక్కి కాలు కడుగుకోవడం ఎందుకు? తనకు తగని బుద్ధిలేని పనులు చేయడం ఎందుకు? పనికి మాలిన కోతి దూలము నందలి మేకును ఊడదీసి అందులో నలిగిపోయి ప్రాణాలు పోగొట్టుకుంది. కాబట్టి తనకు కాని పనులు చేయరాదు.

6. కార్యము = పని; ఐకమత్యము = కలిసి మెలిసి ఉండుట.
   **భావం:** ఎంత కష్టమైన పని అయినా పూర్తి చేయాలంటే ఐకమత్యంగా ఉండటం చాలా అవసరం. వలలో చిక్కుకున్న పావురములు అన్నీ కలిసి ఒకేసారి వలను పట్టుకొని పైకెగిరి పోయాయి కదా!

## III. వినండి-చర్చించండి-రాయండి.

### అ. జవాబులు రాయండి.

1. తల్లిదండ్రులు ఎవరితో సమానులు?
2. పరహితము కూర్చునవేవి?
3. సింహమును కుందేలు ఏవిధంగా సంహరించింది?
4. సామాన్యుడు మంచి గుణములను ఏ విధంగా గ్రహిస్తాడు?
5. ఏయే పనులు చేయరాదు?
6. ఐకమత్యంగా ఉండటం వలన లాభమేమి?

### ఆ. ఖాళీలను సరైన పదాలతో పూరించండి.

1. నష్టబెట్టబోకు ___________ పనులు.
   అ) అమ్మ ఆ) నాన్న ఇ) అన్న
2. ___________ కంటే పరమార్థమున్నదా.
   అ) పరహితము ఆ) పరమతము ఇ) పరసహితము
3. ___________ సౌరభంబు పొందదా దారంబు.
   అ) తేనె ఆ) చెట్టు ఇ) పుష్ప
4. ___________ త్రొక్కి కాలు కడుగ నేల.
   అ) గడుసు ఆ) అడుసు ఇ) ఇరుసు

ఇ. **జతపరచండి.**

| 'క' వర్గం | 'చ' వర్గం |
|---|---|
| 1. పావురములు | అ) శశంబు సంహరించె |
| 2. సింహము | ఆ) కన్నతల్లి మనసు |
| 3. పరుల కొరకె | ఇ) వలను పైకెత్తుకొని పోయె |
| 4. కష్టపెట్టబోకు | ఈ) నాన్న పనులు |
| | ఇ) నదులు ప్రవహించు |

## IV. స్వీయ స్పందన

1. అపాయాన్ని ఏవిధంగా తప్పించుకోవచ్చునో ఏదేని ఒక సంఘటన ఆధారంగా తెల్పుము.
2. నీ స్నేహితునిలో ఉన్న మంచి గుణములను నీ సొంతవాక్యాల్లో రాయుము.
3. నువ్వు ఏవిధంగా అందరితో కలిసి మెలిసి వుంటావో తెలియజేయి.

## V. భాషావగాహన

అ. **కలిపి రాయండి**

1. పరమార్థము + ఉన్నదా = ______
2. సాధ్యము + ఐన = ______
3. పైకి + ఎత్తుకొని పోయె = ______
4. తప్పును + అపాయమ్ము = ______

ఆ. **విభక్తులు గుర్తించి రాయండి.**

1) పరుల కొరకు నదులు ప్రవహించును.
2) తనకు తగని పిచ్చి పనులకు పోనేల.
3) పావురములు వలను పైకెత్తుకొనిపోవె.
4) బావి నీటిలోని ప్రతిబింబమును చూసి.

## VI. సృజనాత్మకత

1. "ఉపాయంతో అపాయాన్ని తప్పించుకోవచ్చు"– అన్న నీతికథను తెలుసుకోండి.
2. ఈసపు నీతికథలు, అక్బర్ బీర్బల్ కథలు అంతర్జాలం ద్వారా తెలుసుకోండి.

## VII. లేఖన నైపుణ్యాలు:

**నివేదిక**

మీ పాఠశాలలో జరుపుకొన్న తాలూకా స్థాయి 'సైన్స్ ఎగ్జిబిషన్' గురించి కింది అంశముల ఆధారంగా నివేదిక రాయండి.

అంశములు :–

– తేది
– సమయము
– ప్రదేశము
– పాల్గొన్న వివిధ పాఠశాలలు
– ప్రదర్శించిన వివిధ రకాల ప్రాజెక్టులు/ప్రయోగాలు
– ముఖ్య అతిథిచే బహుమతుల ప్రదానం
– ముఖ్య అతిథి సందేశం
– వందన సమర్పణ.

**నేనివి నేర్చుకున్నా:**

- తల్లిదండ్రుల పట్ల గౌరవం.
- ఉపాయంతో అపాయాన్ని తప్పించుకోవడం.
- జోలిమాలిన పనులు చేయరాదు.
- ఇతరులకు సహాయం చేయడం.
- ఐకమత్యమే మహాబలం.

**ఉ.సూ.:** నిత్యజీవితంలో జరిగే వివిధ సంఘటనలు, వివిధ రకాలైన సామెతల ద్వారా విద్యార్థులకు తెలపండి.

**ఉ.సూ.:** మరికొన్ని నీతి పద్యాలను ఉపాధ్యాయులనుండి తెలుసుకోండి.

I9CMH3

# 1. ఒత్తిడి తగ్గించుకునే విద్య నేర్చుకోండి.

గద్యభాగం

**శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నా అనారోగ్య లక్షణాలను అనుభవించే స్థితిని ఒత్తిడి అంటారు. ఆ సమయంలో ఏదో తెలియని ఆందోళన, భయం, చికాకు లేదా శరీరంలో మార్పులు కలుగుతాయి. ఈ ఒత్తిడి (Stress) విద్యార్థులకు కూడా కలుగవచ్చు. ఒత్తిడి కలగడానికి నాలుగు ముఖ్యమైన కారణాలు ఉంటాయి. అవి. 1. వ్యక్తిగతం 2. పాఠశాల 3. శారీరక/మానసిక ఆరోగ్యం 4. సమాజం. అవి ఎలా ఉంటాయో పరిశీలిద్దాం.**

**1. వ్యక్తిగతం :** కుటుంబంలో జరిగే పరిణామం.

ఉదా: ఆర్థిక ఇబ్బందులు, బంధువులు కలిగించే సమస్యలు, సూటిపోటి మాటలు, పోట్లాటలు వంటివి.

**2. పాఠశాల :** బాగా చదివేవారికి తాము ఇంతకుముందు తెచ్చుకున్నన్ని మార్కులు మరలా తెచ్చుకోగలమో లేదో అనే ఒత్తిడి. శ్రమపడి చదవనివారికి వెనుకబడుతున్నామని ఒత్తిడి.

**3. శారీరక / మానసిక ఆరోగ్యం :** అనారోగ్యం, అర్థంలేని భయాలు, ఆందోళనలు, లేదా ఫలితాలకు భయపడటం.

**4. సమాజం:** చెడు స్నేహితులు, సినిమాలు, తిరుగుళ్ళు, వ్యసనాల బారినపడటం, హింసకు ప్రాధాన్యతనిచ్చే సినిమాలు, టీవీ సీరియల్స్ చూడటం.

ఇవే కాకుండా ప్రతి ఒక్కరికి కూడా వివిధ సందర్భాలలోఆందోళన అధికమై ఒత్తిడి చోటు చేసుకోవచ్చు. ఆ సమయంలో చేతులు చల్లగా అవడం, నుదుటి మీద చెమట పట్టడం, గుండె వేగంగా కొట్టుకోవడం ఇలా శారీరక మార్పులు జరగవచ్చు. అటువంటి పరిస్థితుల్లో సమస్యలను పెద్దలు, టీచర్లు, స్నేహితులతో పంచుకోవాలి. తప్పనిసరిగా అప్పుడు వారు జరగబోయే దానికి భయపడవద్దని, జరగబోయేది ఎలాగైనా ఎదుర్కొనక తప్పదని నచ్చచెబుతారు. సమస్యను సునాయాసంగా ఎదుర్కొనవచ్చని ధైర్యం చెబుతారు. 'ఈ సమయం కూడా గడిచిపోతుంది' అని ఊరట కల్గిస్తారు.

**ఒత్తిడి తగ్గించుకోటానికి కొన్ని చిట్కాలు చూడండి:-**

- ఉదయం నుండి రాత్రి పడుకునే వరకు మూడుసార్లు వజ్రాసనంలో కూర్చోవాలి. అవి ఉదయం లేచిన తరువాత, భోజనం తరువాత, రాత్రి డిన్నర్ తరువాత కనీసం ఐదేసి నిమిషాలు కూర్చోవాలి. వజ్రాసనం వల్ల మనసు వజ్రంలాగ గట్టిపడటంతో పాటు, ఆహారం బాగా జీర్ణమవుతుంది. వజ్రాసనం అన్ని వయసుల వారికి అద్భుతమైన ఆసనం.
- టెన్షన్ ఎక్కువయినపుడు, శరీరంలో కొన్ని మార్పులు కలుగుతాయి. గుండె వేగంగా కొట్టుకోవటం లాంటివి కలిగినపుడు, రెండు నిమిషాలపాటు ప్రాణాయామం చేస్తే చాలు, అవి సర్దుకుంటాయి. ఈ ప్రాణాయామం చాలా సింపుల్. దీనికి ముక్కు మూసుకోనవసరం లేదు. కళ్ళు మూసుకుని రెండు చేతుల పిడికిళ్ళు బిగిస్తూ, దీర్ఘమైన శ్వాస తీసుకోవాలి. ఆ సమయంలో "నాలో అద్భుతమైన శక్తి ప్రవేశిస్తుంది. అది శరీరమంతా వ్యాపించి నాలో ఎంతో ధైర్యం నింపుతుంది" అనుకోవాలి. ఇలా పదిసార్లు చేస్తే రెండు నిమిషాల్లో పూర్తవుతుంది. మధ్య మధ్యలో కొంత విరామం కూడా తీసుకోవచ్చు.
- గదిలోనే కూర్చుని చదవటం కూడా మంచిదికాదు. కొంత సహజ వ్యాయామం కూడా అవసరం. నడవటం, పరుగెత్తటం, చెయ్యగలిగితే బస్కీలు తీయటం, ఆసనాలు వేయటం, ఇంట్లో వాళ్ళతో సరదాగా కబుర్లు చెప్పటం, ఇష్టమైనవారితో కాస్సేపు మాట్లాడటం, మ్యూజిక్ వినటం, తెలిస్తే ధ్యానం (Meditation) చేసుకోవటం ఇష్టమైన వేరేపని కొంతసేపు చెయ్యటం చెయ్యాలి. వీటన్నిటితో పాటు మనసు ప్రశాంతంగా ఉండటానికి బౌద్ధులు మూడు చిట్కాలు చెప్పారు. ఎప్పుడూ నవ్వుతూ ఉండటం, మంచిపని చేసినవారిని, ఇంట్లోవాళ్ళైనా సరే అభినందించటం, బయటకు వెళ్ళినపుడు పేదవారికి, అవసరమైనవారికి చేతనయినంత సహాయం చేయటం మంచిది.

చాలా వరకు ఒత్తిడి తాత్కాలికమే కానీ, దాని ప్రభావం వ్యక్తిత్వం మీద ఉంటుంది. కింది వాటిని పాటించండి. మంచి ఫలితం పొందండి.

### మంచి స్నేహితుడు/స్నేహితురాలు

విద్యార్థులకు తమ సమస్యలను చెప్పుకోవడానికి ఒక మంచి ఫ్రెండ్ అవసరం. ఇంటి సమస్యలు, పాఠశాల సమస్యలు ఒకరికొకరు చెప్పుకోవడం వల్ల కొంత ఒత్తిడి తగ్గుతుంది. ఇద్దరికీ సమస్యలు ఎక్కువగా ఉన్నప్పుడు మూడవ స్నేహితుడ్ని వారితో చేర్చుకోవాలి.

### ఆటపాటలు

ఎంత ఒత్తిడి ఉన్నా ఆటలంటే ఎక్కడ లేని ఉత్సాహం వచ్చి చేరుతుంది. ఆటలు కాకపోతే ఏదో హాబీలో గడపాలి.

### పాజిటివ్ థింకింగ్

పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు నిరుత్సాహపడ కూడదు. మంచి రోజులు వస్తాయనుకోవాలి. ఆర్థిక ఇబ్బందులు, ఇంటా బయటా గొడవలు ఇవన్నీ తాత్కాలికమే అనుకోవాలి. ఎట్టి పరిస్థితిలో వాటి గురించి బాధపడకూడదు. దానివల్ల చెడు ప్రభావం ఉంటుంది. ధైర్యంగా ఉండాలి.

### పోషకాహారం

సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల కూడా ఒత్తిడి పెరుగుతుంది. అన్నింటికన్నా ముఖ్యంగా రోజూ కనీసం 2 నుంచి 4 లీటర్ల మంచినీళ్ళు తాగాలి (వయసును బట్టి) పాలు, పెరుగు, ప్రోటీన్లు, మినరల్స్, విటమిన్లు, పీచు పదార్థాలు ఉండే ఆహార పదార్థాలు, పళ్ళు, కాయగూరలు బాగా తినాలి.

ఈ చిట్కాలు పాటిస్తే చాలు. ఒత్తిడి అనేది మీ దరికి చేరదు. జీవితం చాలా విలువైనది. దాన్ని ఆనందంగా జీవించండి.

---

**I. వినండి-సంభాషించండి.**

1. నీకు ఏయే విషయాలలో చిరాకు కలుగుతుంది?
2. చిరాకు కలిగినపుడు నీ మనస్సు ఏ విధంగా వుంటుంది?
3. ఒత్తిడి ఎప్పుడెపుడు కలుగుతుంది?

**II. చదవండి-ఆలోచించండి-రాయండి.**

**పదజాలం పెంపొందించుకుందాం.**

ఒత్తిడి = రాపిడి, పీడనం, బలవంతం, నిర్బంధం; ఆందోళన = సంశయం, గడబిడ; చికాకు = విసుగు, కలత; వ్యసనం = దురలవాటు; ఊరట = ఓదార్పు, మనశ్శాంతి; చిట్కా = ఉపాయం; ఉత్సాహం = సంతోషం, కోరిక; సునాయాసం = చాలా సులభమైన.

**III. కృత్యం:**

**కింది పరిచ్ఛేదాన్ని చదివి, సూచనానుసారం కృత్యాలు చేయండి.**

**అ. కింది అల్లికను పూరించండి.**

ఒత్తిడి కలగడానికి ముఖ్యమైన కారణాలు

పరిచ్ఛేదం : పుట సంఖ్య 21..... లో "శారీరకంగా ఆరోగ్యంగా... నుండి ఒత్తిడి చోటు చేసుకోవచ్చు" – వరకు

**ఆ. కింది పదాలకు వ్యతిరేకార్థకములు రాయండి.**

1) భయం X ______ 2) హింస X ______

3) చెడు X ______ 4) అధికము X ______




**ఇ. స్వీయస్పందన**

ఒత్తిడి తగ్గించుకొనేటందుకు నీవేమి చేస్తావో నీ సొంతమాటల్లో రాయుము.

## IV. వినండి-చర్చించండి-రాయండి.

### అ. జవాబులు రాయండి.

1. ఒత్తిడి అనగానేమి?
2. ఒత్తిడి కలిగినపుడు శరీరంలో కలుగు మార్పులు.
3. ఒత్తిడిని తగ్గించుకోటానికి కొన్ని చిట్కాలు రాయండి.
4. ఒత్తిడిని తగ్గించుకోటానికి తీసుకోవాల్సిన పోషకాహారం.

### ఆ. కింది ఖాళీలను కుండలీకరణంలోని సరైన పదాలతో పూరించండి.

(ఫ్రెండ్, వజ్రాసనం, ఆటలంటే, మంచి నీళ్ళు)

1. ____________ అన్ని వయసుల వారికి అద్భుతమైన ఆసనం.
2. విద్యార్థులు తమ సమస్యలను చెప్పుకోవడానికి ఒక మంచి ____________ అవసరం.
3. రోజూ కనీసం 2 నుంచి 4 లీటర్ల ____________ తాగాలి.
4. ఎంత ఒత్తిడి ఉన్నా ____________ ఎక్కడ లేని ఉత్సాహం.

### ఇ. కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి.

1. ఒత్తిడి అధికమైనప్పుడు చేతులు వేడెక్కుతాయి. ( )
2. వజ్రాసనం వల్ల ఆహారం బాగా జీర్ణమవుతుంది. ( )
3. టెన్షన్ ఎక్కువయినపుడు శరీరంలో ఏ మార్పులు కలుగవు. ( )
4. మంచిపని చేసిన వారిని అభినందించాలి. ( )

### ఈ. స్వీయస్పందన

1. ఆసనాలు చేయుటవలన కలుగు లాభాలను గూర్చి నీ సొంతమాటల్లో రాయుము.
2. ఒత్తిడిలో ఉన్న నీ స్నేహితున్ని ఎలా ఆదుకుంటావు?

## V. భాషావగాహన

### అ. కింది పదాలను విడదీసి రాయండి.

1. వజ్రాసనం = ______ + ______
2. శరీరమంతా = ______ + ______
3. విద్యార్థులు = ______ + ______

### ఆ. కింద గుర్తింపబడిన ప్రత్యయాలు ఏ విభక్తులకు చెందినవో రాయండి.

1. ఒత్తిడి కలగడానికి నాలుగు ముఖ్యమైన కారణాలుంటాయి. [ ]
   (అ) ప్రథమా విభక్తి (ఆ) ద్వితీయా విభక్తి (ఇ) షష్ఠీ విభక్తి
2. రాత్రి డిన్నర్ తరువాత కనీసం ఐదేసి నిమిషాలు కూర్చోవాలి. [ ]
   (అ) ద్వితీయా విభక్తి (ఆ) ప్రథమా విభక్తి (ఇ) తృతీయా విభక్తి
3. ఎట్టి పరిస్థితిలో వాటి గురించి బాధపడకూడదు. [ ]
   (అ) షష్ఠీ విభక్తి (ఆ) ప్రథమా విభక్తి (ఇ) ద్వితీయా విభక్తి
4. సరైన ఆహారం తీసుకోకపోడవం వల్ల కూడా ఒత్తిడి పెరుగుతుంది. [ ]
   (అ) పంచమీ విభక్తి (ఆ) చతుర్థీ విభక్తి (ఇ) తృతీయా విభక్తి

### ఇ. కింది వాక్యములు ఏ కాలమునకు చెందినవో గుర్తించి రాయండి.

1. ఒత్తిడి ఉన్నవారికి పెద్దలు, టీచర్లు, స్నేహితులు ధైర్యం చెప్పాలి. [ ]
2. బౌద్ధులు మూడు చిట్కాలు చెప్పారు. [ ]

**VI. సృజనాత్మకత**

మీ పాఠశాల గ్రంథాలయమునకు వెళ్ళి, వివిధ మేధావులు రచించిన ఒత్తిడి తగ్గించే పుస్తకాలు చదవండి.

**VII. లేఖన నైపుణ్యాలు:**

**కింది అంశాల ఆధారంగా కథ రాయండి.**

**అంశాలు:**

అడవిలోసింహం – ఎలుక – పొరపాటున – సింహం మీదకి – సింహం పట్టుకుంది. ఎలుక విడచిపెట్టమని – అవసరమైతే సాయం – సింహం విడిచి పెట్టింది – కొన్నాళ్ళకు సింహం – వేటగాని వల – ఎలుక వలతాళ్ళు కొరికి – నీతి.

**సామాన్య, సంయుక్త వాక్యాలు.**

ఉపా : వాక్యాల్లో రకాలు తెలుసా?

లత : తెలుసు సార్ 1. సామాన్య వాక్యము, 2. సంయుక్త వాక్యము.

ఉపా : ఒకే సమాపక క్రియ కలిగిన వాక్యాలను ఏమంటారు?

రాణి : సామాన్య వాక్యం సార్

ఉపా : దీనికి ఒక ఉదాహరణను చెప్పండి చూద్దాం.

కిరణ్: రవి బడికి వెళ్ళెను.

ఉపా : సరిగ్గా చెప్పావు. ఇప్పుడు సంయుక్త వాక్యం గురించి తెలుసుకుందాం. సంయుక్త వాక్యం అంటే రెండు లేక అంతకంటే ఎక్కువ వాక్యాలు కలిసి ఒకే వాక్యంగా ఏర్పడునది. సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యంగా మార్చేటప్పుడు కాని, కాబట్టి, అందువలన, అయితే వంటి ప్రత్యయాలను మధ్యలో చేర్చాలి.

ఉపా : 1. మన సంకుచిత అభిప్రాయాలను, అలవాట్లను మార్చుకోవాలి.

2. నాకు రెండు చక్రాలు ఉంటాయి కాబట్టి నన్ను ద్విచక్ర వాహనం అంటారు.

కొలువంతా మంత్రులతో, సేనాపతులతో, పండితులతో, కవులతో కిటకిటలాడుతోంది దానిని వేరు వేరు సామాన్య వాక్యాలుగా మార్చి చెప్పండి.

లత : కొలువంతా మంత్రులతో కిటకిటలాడుతోంది.

ఆడిచ్: కొలువంతా స్నేహితులతో కిటకిటలాడుతోంది.

రోష్ని : కొలువంతా పండితులతో కిటకిటలాడుతోంది.

మేరి : కొలువంతా కవులతో కిటకిటలాడుతోంది.

**నేనివి నేర్చుకున్నా.**

- ఒత్తిడి తగ్గించే పద్ధతులు.
- సకారాత్మక ఆలోచన (పాజిటివ్ థింకింగ్)
- పోషకాహారం – ఆవశ్యకత

**ఉ.సూ.:** ఒత్తిడిని తగ్గించే అనేక మార్గాలను విద్యార్థులకు సూచించవలెను.

**వి.సూ.:** ఎంతటి కఠిన సమస్య వచ్చినను ఒత్తిడికి లోనుగాకుండా, దానిని సాధించు మార్గాన్ని అన్వేషించవలెను.

I9LSIQ

# 2. బావికప్ప – సముద్రపుకప్ప

**నేపథ్యం :**

వ్యక్తులలో, సంఘంలో నెలకొల్పాల్సిన మంచి ప్రవర్తనను, విలువలను నేరుగా చెప్పకుండా సామెతలు, కథల రూపంలో చెబితే అవి మనస్సుకు బాగా హత్తుకుంటాయి. అందుకే వేలాది సామెతలు, పంచతంత్రం వంటి కథలెన్నో ప్రచారం పొందాయి. ఇప్పుడు ఈ కథ ఏమి బోధిస్తుందో చూద్దామా!

పల్లెటూరులోని ఒక బావిలో పెద్దకప్ప ఒకటి వుండేది. ఆ కప్ప అక్కడే పుట్టి పెరగడంవల్ల దానికి వేరు ప్రపంచమే తెలియదు. దానికి తెలిసిందంతా ఆ బావికి గల గోడలు మాత్రమే. ఆ కప్పకు బావియే ప్రపంచంగా ఉంది.

ఒకనాడు కుంభవృష్టిగా వర్షం పడనారంభించింది. ఎక్కడ చూచిన నీరు వరదలుగా ప్రవహించసాగింది. ఈ వరదల నుండి ఎట్లో తప్పించుకొన్న ఒక సముద్రపుకప్ప ఆ బావిలో పడింది. అప్పుడు బావికప్ప సముద్రపుకప్పను చూడడంతోనే. .....

బావికప్ప : ''ఎవరయ్యా నువ్వు? ఎక్కణ్నుంచి వస్తున్నావు? నిన్ను ఇంతకుముందు ఎప్పుడూ చూచినట్లు జ్ఞప్తిలేదే!''

సముద్రపుకప్ప : ''నేను సముద్రం నుండి వస్తున్నాను. కుంభవృష్టి వల్ల కలిగిన వరదల కారణంగా ఎలాగో నేను సముద్రం నుండి బయటపడి ఈ బావికి చేరాను. ఈ వర్షం ఆగే వరకు నాకు ఇక్కడ తలదాచుకునేందుకు కొంత చోటియ్యగలవా మిత్రమా?'' (అని దీనంగా ప్రార్థించింది)

బావికప్ప : అందుకేంలే! ''నీకు కావలసినంత చోటిస్తాను. నాకు మాట్లాడేందుకు కూడా ఇక్కడ స్నేహితులు ఎవరూ లేరు. అందువల్ల నీవు ఇక్కడ వుంటే నాకు చాలా కాలక్షేపంగా ఉంటుంది''.

(బావికప్ప, సముద్రపుకప్ప ఇద్దరు ఇప్పుడు మంచి మిత్రులై పోయారు. ఎప్పుడూ కలిసిమెలిసి సంతోషంగా వుండేవారు. ఒకసారి భోజనం ముగిసిం తర్వాత)

బావికప్ప : అది సరే! నీవు సముద్రం నుండి వస్తున్నాను అన్నావుకదా! సముద్రమంటే ఏమిటి?'

సముద్రపుకప్ప : ''సముద్రమంటే ఒక పెద్ద జలరాశి. చూపుమేరకు నలువైపుల నీళ్ళే కనిపిస్తాయి.



బావికప్ప : (సముద్రపుకప్పను చూస్తూ తన రెండు కాళ్ళను చాచి) "నీ సముద్రం ఇంత పెద్దదా?

సముద్రపుకప్ప : (పెద్దగా నవ్వుతూ) "మిత్రమా! సముద్రం నీ రెండుకాళ్ళ మధ్య చోటు కంటె చాల చాల పెద్దది.

బావికప్ప : (తన కాళ్ళను ఇంకా పెద్దవిగా చాచి), "ఏం నీ సముద్రం ఇంత ఉంటుందా!"

సముద్రపుకప్ప : "నా సముద్రం ఇంతకంటె చాలా రెట్లు పెద్దది."

బావికప్ప : (బావిలోని ఒక మూలనుండి ఇంకొక మూలకు దూకుతూ) "ఐతే నీవు చెప్పే సముద్రం ఇంత పెద్దదై వుంటుంది.

సముద్రపుకప్ప : (ఆ మాటలకు ఇంకా పెద్దగా నవ్వుతూ) "మిత్రమా! నీకు ఏమని చెప్పను! సముద్రాన్ని నీవు చూస్తేనే గాని అది ఎంత పెద్దదో నీకు తెలియదు. ఈ బావితో దానిని పోల్చలేము."

బావికప్ప : (ఆ మాటలతో ఎక్కుడలేని చెడ్డకోపం వచ్చింది బావికప్పకు) "నీవు వట్టి అబద్ధాల మూటవు! నా బావి కంటే నీ సముద్రం ఎట్లు పెద్దది అవుతుంది? నీవు తక్షణం బయటికి వెళ్ళిపో! లేకపోతే నేనేం చేస్తానో నాకే తెలియదు. జాగ్రత్త."

సముద్రపుకప్ప : (తనలో) నేను తిరిగి సముద్రానికి వెళ్ళిపోవడమే మేలు. బావికప్పలోని సంకుచిత భావాన్ని మార్చలేను. నేను ఇక్కడ వుంటే అపాయం తప్పదు. (అనుకుంటూ అక్కడ నుంచి వెళ్ళి పోయింది.)

పిల్లల్లారా! మనలో కూడ చాలామంది బావికప్పవలె ఉంటున్నాము. మన వ్యక్తిగత అభిప్రాయాలు, అలవాట్లే నిజమైనవని, ఇతరుల అభిప్రాయాలు, అలవాట్లు అంతా తప్పని వారిని ఆశ్చర్యంగాను, అసహ్యంగానూ మనం చూస్తున్నాము. మనము మన సంకుచిత అభిప్రాయాలను, అలవాట్లను మార్చుకొని సముద్రపుకప్ప వలె విశాలమైన, ఆదర్శమైన అభిప్రాయాలను, అలవరచుకోవాలి. ఇతరుల ఆదర్శాలను గౌరవించి సహనబుద్ధితో మెలగాలి! ఇప్పుడు మీరే చెప్పండి! మీరు సముద్రంకప్పగా ఉండాలని ఆశిస్తారా? బావికప్పలాగా ఉండాలని ఆశిస్తారా?

## I. వినండి-సంభాషించండి:

1. మీరు ఇతర సంఘాల వారి ఆదర్శాలను ఎలా గౌరవిస్తారో చర్చించండి.
2. సంకుచిత స్వభావాన్ని కలిగి ఉండరాదనుటలో మీ అభిప్రాయాలను చెప్పండి.
3. ఇతరుల, ఇతర సంఘాల వారి అభిప్రాయాలను, అలవాట్లను తక్కువగా అంచనా వేయరాదు" – చర్చించండి.

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### పదజాలాన్ని పెంపొందించుకుందాం.

కుంభవృష్టి = ఆగకుండా కురుస్తున్న వర్షం; జలరాశి = సముద్రం, నీటి సముదాయం

## III. వినండి-చర్చించండి-రాయండి.

### అ. జవాబులు రాయండి.

1. బావికప్పని సముద్రపుకప్ప ఏమని ప్రార్థించింది?
2. సముద్రమంటే ఏమిటి?
3. బావికప్పకు ఎందుకు కోపం వచ్చింది?
4. బావికప్పను చూసి, సముద్రపుకప్ప ఏమని గ్రహించింది?

### ఆ. ఎవరు ఎవరితో పలికిరి.

1. నేను సముద్రం నుండి వస్తున్నాను.
2. మీ సముద్రం ఇంత పెద్దదా!
3. మిత్రమా! నీకు ఏమని చెప్పను.
4. నీవు తక్షణం బయటికి వెళ్ళిపో.

## IV. స్వీయస్పందన

1. బావికప్ప స్వభావం ఎటువంటిది?
2. సముద్రపుకప్ప బావిలోనికి ఎందుకు చేరింది?
3. సంఘంలోని మనుష్యుల స్వభావం ఏవిధంగా ఉంటుంది?

## V. భాషావగాహన

### అ. వాక్యాంగాలు గుర్తించి రాయండి.

| | కర్త | కర్మ | క్రియ |
|---|---|---|---|
| 1. సముద్రపుకప్ప బావికప్పను కలిసింది. | | | |
| 2. సముద్రపుకప్ప సముద్రానికి వెళ్ళి పోవాలనుకుంది. | | | |

### ఆ. కాలాలు గుర్తించండి.

| | |
|---|---|
| 1. ఈ వర్షం ఆగే వరకు నాకు కొంత చోటివ్వగలవా? | |
| 2. నేనా సముద్రం నుండి వస్తున్నాను. | |
| 3. సముద్రపుకప్ప సముద్రానికి వెళ్ళి పోయింది. | |

### ఇ. కింది పదాలు సొంతవాక్యాలలో ఉపయోగించి రాయండి.

1. ప్రవహించు : ______________________
2. నలువైపులా : ______________________

### ఈ. కింది పదాలను కలిపి రాయండి.

1. చోటు + ఇయ్యగలవా = ______
2. పెద్దది + అయి = ______
3. సముద్రము + అంటే = ______
4. విశాలము + అయిన = ______

### ఉ. విభక్తులు గుర్తించి రాయండి.

1. నా బావి <u>కంటె</u> నీ సముద్రం ఎట్లు పెద్దది. ______
2. బావికప్ప సముద్రపుకప్ప<u>ను</u> చూసింది. ______
3. ఈ బావి<u>తో</u> దానిని పోల్చలేము. ______

## VI. సృజనాత్మకత

1. సముద్రం నుండి లభించే వస్తువులను అంతర్జాలం ద్వారా సేకరించి పట్టికగా రాయండి.
2. మహాసముద్రాలు ఎన్ని? వాటి గురించి సమాచారం గ్రంథాలయాల ద్వారా సేకరించి పుస్తకంలో నమోదు చేయండి.

## VII. లేఖన నైపుణ్యాలు

సముద్రపుకప్ప – బావికప్ప మధ్య జరిగిన విషయాలను సంభాషణ రూపంలో రాయండి.

### నేనివి నేర్చుకున్నా:

- నేర్చుకున్నది రవ్వంత– నేర్చుకోవాల్సింది కొండంత.
- సంకుచిత స్వభావం కలిగి ఉండరాదు.

I9VNKD

# 3. రాఖీ పండుగ

**నేపథ్యం :**

అక్కయ్య ఆశీస్సులు　　అన్నయ్యయినా
చెల్లెలి ప్రేమ　　తమ్ముడే అయినా
కలిపి కడతారు　　అక్క చెల్లెళ్ళపై
రక్షణ కంకణంగా　　వాలనీయదు
రంగురంగుల రాఖీలు　　ఒక ఈగ నైనా
రాఖీ పున్నమి తిరునాళ్ళు　　రంగు రంగుల రాఖీలు - ఈ గేయం ద్వారా మీరేమి గ్రహించారు.

భారతదేశంలోని ప్రజలంతా ఒకే దారంలో గుచ్చబడిన పూలదండ వంటివారు. ఇక్కడ వివిధ సంస్కృతులు, ఆచారవ్యవహారాలు మనకు కనిపిస్తాయి. ఆయా రాష్ట్రాల ప్రజలు వారి వారి సాంప్రదాయాల ప్రకారం పండుగలను జరుపుకొంటారు. ఈ పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడుతుంటాయి.

అటువంటి పండుగలలో ఒకటి **'రాఖీ పండుగ',** ఈ పండుగ సోదరి, సోదరుల మధ్యఉన్న ప్రేమ అనుబంధంలోని మాధుర్యము, అనుభూతిని ప్రత్యేకంగా చాటి చెపుతుంది. అన్నకు గాని, తమ్మునికి గాని ప్రేమ సూచకంగా సోదరి రాఖీ కట్టడం ఈ పండుగ యొక్క ప్రత్యేకత. ఈ పండుగను పలు ప్రాంతాలలో పలు విధాలుగా జరుపుకొంటారు. ఈ రాఖీ పూర్ణిమనే జంధ్యాల పూర్ణిమ, నారియల్ పూర్ణిమ అని కూడా పిలుస్తారు. ఇప్పుడు మనం ఈ పండుగను గురించి వివరంగా తెలుసుకొందాము.

ఈ పండుగ ప్రతి సంవత్సరము శ్రావణ పూర్ణిమ రోజు వస్తుంది. ఈ రోజు అక్కాచెల్లెళ్ళు పెందలకడనే లేస్తారు. తలంటు స్నానం చేసి కొత్తబట్టలు ధరిస్తారు. చక్కగా ముస్తాబై తమ సోదరుల ఇండ్లకు వెళ్తారు. మొట్టమొదట సోదరుని కూర్చుండబెట్టి నుదుట కుంకుమ బొట్టు పెడతారు. తరువాత కుడి చేతికి రాఖీ కట్టి హారతి ఇస్తారు. తీపి పదార్థములు తినిపిస్తారు. సోదరుడు



తమకు ఎల్లప్పుడూ రక్షకుడిగా ఉండాలని కోరుతూ ఈ విధంగా చేస్తారు. అందుకే ఈ పండుగను 'రక్షాబంధన్' అని కూడా అంటారు.

పూర్వం అన్నదమ్ముల అభివృద్ధికి, రక్షణకు భగవంతుని ప్రార్థిస్తూ పవిత్రముగా తయారు చేసిన పసుపు దారమును అక్కా చెల్లెళ్ళు వారి చేతికి కడుతుండేవారు. తర్వాత పసుపు దారమునకు బదులుగా రంగురంగుల మెరిసే రాఖీలు వాడుకలోనికి వచ్చాయి.

రాఖీని కట్టినవారు తోబుట్టువులు కాకపోయిన వారిని స్వంత అక్కా చెల్లెళ్లుగా భావించడం లోకంలో పరిపాటి

అయింది. ఈ విషయాన్ని అనేక చారిత్రక సంఘటనలు ధృవపరుస్తున్నాయి.

ఒకసారి మేవాడ్ మహారాణి కరుణావతి రాజ్యాన్ని బహదూర్ షా ముట్టడించాడు. అతని అపార సైన్యాన్ని తన సైన్యంతో ఎదుర్కోవడం అసాధ్యమని మహారాణి తలచింది. వెంటనే అప్పుడు ఢిల్లీని పరిపాలిస్తున్న మొగల్ చక్రవర్తి హుమయూన్‌కు రాఖీని పంపించింది. వెంటనే ఆ చక్రవర్తి తన సైన్యంతో ఆమెకు రక్షణగా నిలబడి రాజ్యాన్ని కాపాడాడని చరిత్ర చెపుతుంది. దీనిని బట్టి మొగల్ చక్రవర్తులు 'రక్షా బంధన్' నియమాలు పాటించినట్లు తెలుస్తుంది.

అదే విధంగా చరిత్రపుటల్లో అలెగ్జాండర్ భార్య 'రోక్సానా' తక్షశిల రాజు పురుషోత్తముడిని తన సోదరుడిగా భావించి రాఖీ కడుతుంది. జగజ్జేతగా మారాలనే తపనతో గ్రీక్ యువరాజు అలెగ్జాండర్ క్రీ.పూ. 326లో భారతదేశంపై దండెత్తుతాడు. ఆ క్రమంలో బాక్ట్రియా (నేటి ఆఫ్ఘనిస్థాన్)కు చెందిన యువరాణి రోక్సానాను వివాహం చేసుకొంటాడు. ఆమె వివాహ సంబంధాన్ని ఉపయోగించుకొని మధ్య ఆసియా దేశాలను, ముఖ్యంగా జీలం, చీనాబ్ నదుల మధ్య ఉన్న రాజ్యాలను జయించాలని అలెగ్జాండర్ ఆలోచన. అలెగ్జాండర్ యుద్ధం ప్రకటిస్తాడు. పురుషోత్తముడి శత్రురాజు అంబీ, అలెగ్జాండర్‌ను భారతదేశంపై దండెత్తాలని ఆహ్వానిస్తాడు. పురుషోత్తముడు యుద్ధానికి సిద్ధమవుతాడు. అయితే అలెగ్జాండర్ భార్య రోక్సానా పురుషోత్తముడిని తన అన్నలా భావించి రాఖీ కడుతుంది. తన సోదరుడిని చంపవద్దని తన భర్త అయిన అలెగ్జాండర్‌ను కోరుతుంది. దీంతో అలెగ్జాండర్ యుద్ధం విరమించుకొంటాడు.

భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో అనేక మంది స్త్రీలు, పురుషుల చేతికి రాఖీలు కట్టారు. వారితో స్వాతంత్ర్య సమరంలో పాల్గొనడానికి ప్రతిజ్ఞలు చేయించారు. ఈ కారణంచేతనే బెంగాల్ నాయకుడు సురేంద్రనాథ్ బెనర్జీ రక్షాబంధన్ పండుగను జాతీయ పండుగగా పరిగణించడానికి ప్రయత్నించాడు.

---

**I. వినండి-సంభాషించండి.**

1. పండుగ అనగానేమో చెప్పండి.
2. వివిధ రకాల పండుగల పేర్లను చెప్పండి.
3. పండుగల ప్రాముఖ్యత గురించి మిత్రులతో చర్చించండి.

**II. చదవండి-ఆలోచించండి-రాయండి.**

**పదజాలం పెంపొందించుకుందాం.**


సంస్కృతి = సంస్కారం, నాగరికత; సాంప్రదాయం = పాదుకొన్న ఆచారం; ఆచారం = నడవడి, సంప్రదాయం, వాడుక; అనుభూతి = ప్రత్యక్షజ్ఞానం; సుఖదుఃఖాదులు పొందడం, అనుభవం; పెందలకడ = వేకువజాము; ముస్తాబు = అలంకరణ; పరిపాటి = అలవాటు; ధృవపరచుట = ఋజువుచేయుట; పరిగణించుట = లెక్కించుట; తోబుట్టువు = అక్క/చెల్లెళ్లు.

**III. వినండి-చర్చించండి-రాయండి.**

**అ. జవాబులు రాయండి.**

1. రాఖీ పండుగకు గల ఇతర పేర్లు...
2. రాఖీ పండుగను 'రక్షాబంధన్' అనుటకు కారణమును వివరించండి.
3. రక్షాబంధన్ పండుగను జాతీయపండుగగా పరిగణించడానికి ప్రయత్నించిన వాడు.

**ఆ. కింది అల్లికను పూరించండి:**



**IV. స్వీయ స్పందన**

1. 'పండుగలు భారతీయ సంస్కృతికి నిలయములు' – మీ సొంతమాటల్లో రాయండి.
2. మేవాడ్ మహారాణి మొగల్ చక్రవర్తి నుండి ఏవిధంగా రక్షణ పొందిందో మీ సొంతమాటల్లో రాయండి.

**V. భాషావగాహన**

**అ. గుర్తించబడిన పదములు ఏభాషాభాగములకు చెందినవో రాయండి.**

<u>ఇక్కడ</u> <u>వివిధ</u> సంస్కృతులు, ఆచారవ్యవహారాలు <u>మనకు</u> <u>కనిపిస్తాయి</u>.

**ఆ. కింది పదాలను మీ సొంతవాక్యాల్లో ఉపయోగించి రాయండి.**

1. అడ్డం పట్టుట  2. పరిపాటి  3. పరిగణించుట

**ఇ. గుర్తించబడిన ప్రత్యయాలు ఏ విభక్తులో రాయండి.**

1. మనం ఈ పండుగను <u>గురించి</u> వివరంగా తెలుసుకొందాము
   (అ) ప్రథమా విభక్తి  (ఆ) ద్వితీయా విభక్తి  (ఇ) పంచమీ విభక్తి
2. అక్కాచెల్లెళ్లు కుడి చేతి<u>కి</u> రాఖీ కట్టి హారతి ఇస్తారు
   (అ) షష్ఠీ విభక్తి  (ఆ) సప్తమీ విభక్తి  (ఇ) ద్వితీయా విభక్తి
3. తన సైన్యం<u>తో</u> ఎదుర్కోవడం అసాధ్యమని మహారాణి తలచింది.
   (అ) తృతీయా విభక్తి  (ఆ) పంచమీ విభక్తి  (ఇ) సంబోధన ప్రథమా విభక్తి

**ఈ. కలిపి రాయండి.**

1. ప్రజలు + అంతా =  2. ఉండాలి + అని =
3. ప్రతి + ఏకత =  4. పురుష + ఉత్తముడు =

**VI. సృజనాత్మకత**

1. రక్షాబంధన్, యమద్వితీయ (బావ్‌బీజ్) పండుగల తారతమ్యమును గూర్చి ఉపాధ్యాయుల నడిగిగాని, పెద్దల నడిగిగాని, అంతర్జాలంలో చూచిగాని తెలుసుకోండి, మిత్రులతో చర్చించండి.
2. పండుగల ప్రాముఖ్యతను గూర్చి అంతర్జాలంలో చూసి, తెలుసుకొని, దానిని గురించి రాయండి.

**VII. లేఖన నైపుణ్యాలు:**

నీకు నచ్చిన పండుగను గూర్చి కింది అంశాల ఆధారంగా వ్యాసం రాయండి.

వివిధ రకాల పండుగలు → అందులో నీకు నచ్చిన పండుగ → నచ్చుటకు కారణము → చేసికొను విధానము → తీసుకోవాల్సిన జాగ్రత్తలు → ముగింపు

**నేనివి నేర్చుకున్నా.**

- భారతదేశపు ఆచారవ్యవహారాలు, సంస్కృతిసంప్రదాయాలు.
- రాఖీ పండుగ ప్రాముఖ్యత.

IA5JM1

**ఉ.సూ.:** రాఖీలను ఎట్లు తయారు చేయవలెనో, వాటిని తయారు చేయుటకు ఏయే వస్తువులు కావలెనో సూచించవలెను.
**వి.సూ.:** రాఖీలనేగాక గ్రీటింగ్ కార్డులు మున్నగు వాటిని ఎట్లు తయారు చేయవలెనో నేర్చుకోవలెను.

# 4. వొచ్చినవేంది? పోతున్నవేంది?

**నేపథ్యం:**

ఒకసారి ఒక వ్యక్తి వాసన 'సుయ్' 'సుయ్' శబ్దాల ఆధారంగా 'గారెలు' లెక్క ఖచ్చితంగా చెబుతాడు. ఇంకోసారి ఎవరిదో గాడిద కనబడకుండా పోతే రాత్రంతా వెదికి పట్టుకొని గప్‌చుప్‌గా తెచ్చి కట్టేస్తాడు. దానితో గొప్ప జ్యోతిష్యునిగా పేరుపొందుతాడు. ఇది విన్న రాజుగారు అతనిని పిలిపించి 'గబుక్కున గుప్పెట్లో దేనినో పట్టుకుని 'ఇదేంటో చెప్పు' అంటారు. ఆవ్యక్తి భయంతో వణికిపోతూ తలవని తలంపుగా సయ్యం సుయ్యం గారెలదృష్టం, శరీరకష్టం గాడిదదృష్టం, చస్తిని గదరా మిడతం భట్టు' అంటాడు. దానికి రాజుగారు శభాష్! నా పిడికిలిలోనిది మిడత అని భలే కనిపెట్టావ్! అంటారు. మరి ప్రస్తుత పాఠంలో అలాంటిదే ఒక సంఘటన జరిగింది. అదేంటో చదవండి మరి!



ఒక వూళ్లె ఒక పశువుల కాపరి వుండేటోడు. రోజు పొద్దుగాల్నే పశువుల్ని తోల్కొని పోవుడు, పొద్దుగూకంగ యెన్కకు మల్పుకొచ్చుడు, యింత దిని పండుకునుడు. యియ్యే ఆయిన రోజు జేశే పనులు. యింతకు మించి ఆయినకేం దెల్వదు.

ఒగనాడు ఆయిన బార్య ఆయినతోటి "యేవయ్యా! వూళ్లె అందరు నన్ను వట్కొని నీ మొగడు ఒట్టి అమాయికుడు. నోట్లె యేలు వెడ్తె కొర్కడు. యీ రోజులల్ల గిట్లుంటె యెట్ల! నలుగుట్ల దిరుగాలె నాలుగు ముచ్చట్లు దెల్సుకోవాలె అంటున్రు. ఆల్లు అట్ల అంటుంటె నాకు శాన శిన్నతనం అన్పిస్తుంది. యిగనుంచి నేను పశువుల గాస్కొస్తగని నువ్వు వూళ్లె పెద్ద మనుసుల సుట్టు దిరిగి జెరన్ని పెద్దరికపు మాటలు నేర్చుకొనిరాపో!" అన్నది.

పశువుల కాపరి సరేనని కచ్చీరు కాడికి వొయ్యిండు. ఆడ కొంతమంది పెద్ద మనుసులు గూసోని వొచ్చి పోయ్యేటోల్లతోటి అదో ముచ్చట, యిదో ముచ్చట మాట్లాడుతున్రు ఆయిన అయన్ని యిన్కుంట గూసుండు. వొచ్చినవేంది? కూసున్నవేంది? నిలవడ్డవేంది? పోతున్నవేంది? వుర్కుతున్నవేంది? గిసొంటి మాటలన్ని యిన్నడు. పెద్దరికపు మాటలంటె గయ్యే అన్కొని యింటికి వొయిండు.

యింట్ల అడుగు వెట్టంగనే బార్య యెదురుంగొచ్చి "యేమైంది, యేవన్న నేర్చుకున్నవా?" అనడిగింది. దానికాయిన "ఓ మస్తు నేర్చుకున్న!" అని ఆ మాటలన్ని యినిపిచ్చిండు. అప్పుడామె తల్కాయ గొట్కుంట "నీ తెల్వి తెల్లారినట్టే వుంది. పెద్దరికపు మాటలంటె గియ్యా? నలుగురికి జెప్పెటట్టు వుండాలె, పదుగురు మెచ్చెటట్టు వుండాలె! యెన్నడు నేర్చుకుంటవొ యేమోపో!" అన్నది.

యిగ పశువుల కాపరి అయ్యే మాటల గురించి ఆలోశించుకుంట పండుకుండు. మద్యరాత్రి గాంగనే ఒక దొంగోడు ఆల్లింట్లకు జొరవడ్డడు. అదే టైముకు మనోడు నిద్రల కలువరిచ్చుడు మొదల్వెట్టిండు. "వొచ్చినవేంది? అన్నడు. అది యినంగనే దొంగ "నేను వొచ్చిన సంగతి యీడు గనిపెట్టిండా యేంది?" అన్కుంట ఒక మూలకు వొయ్యి గూసుండు. అప్పుడు పశువుల కాపరి "కూసున్నవేంది?" అని కలువరిచ్చిండు. దొంగ ఒల్లు జల్లుమన్నది. నిమ్మలంగా లేశి నిలవడ్డడు. అప్పుడే పశువుల కాపరి "నిలవడ్డవేంది?"




అన్నడు. దొంగోని గుండె గుబిల్లుమన్నది. అడుగుల అడుగేసుకుంట యెన్కకు మల్లిండు. అప్పుడు "పోతున్నవేంది?" అని కలువరిచ్చిండు పశువుల కాపరి. యిగ దాంతోని దొంగకు అదురువుట్టింది. వురుకుకుంట వొచ్చిన తొవ్వ వట్టిండు. ఆడు అట్ల వోతుంటె "వుర్కుతున్నవేంది?" అన్నడు కాపరి. దాంతోని దొంగ యింకింత అదురుకోని "వామ్మో! యీడు కండ్లు మూస్కోనేఅన్ని గనిపెడ్తుండురో! యిగ నా పని జేస్తట్టే వుండు!" అన్కుంట యెన్కకు వల్లి సూడకుంట వుర్కుడే వుర్కుడు!

## I. వినండి-సంభాషించండి.

1. పెద్ద మనుషుల లక్షణాలను చెప్పండి.
2. అమాయకులని ఎవరిని అంటారు?
3. కచ్చేరు లెక్కడుంటాయి? అక్కడ చేసే పనులేమిటో చర్చించండి.

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### పదజాలం పెంపొందించుకుందాం.

మల్పుకొచ్చుట = తెచ్చుకోవడం; నలుగుట్ల = నలుగురిలో; ముచ్చట్లు = సంగతులు, కబుర్లు;
వుర్కుతున్న = పరుగెత్తుతున్న; గిసొంటి = ఇటువంటి; మస్తు = చాలా; నిమ్మలంగా = నెమ్మదిగ; తొవ్వ = తోవ, దారి.

## III. వినండి-చర్చించండి-రాయండి.

### అ జవాబు రాయండి.

1. పశువుల కాపరి స్వభావం.
2. దొంగోడు ఉరుక్కుంటు పోవడానికి కారణం.
3. పెద్దరికపు మాటలు ఈ విధంగా ఉండాలి.
4. పశువుల కాపరి నేర్చుకున్న పెద్దరికపు మాటలు.

### ఆ. ఖాళీలు పూరించండి.

1. పొద్దుగూకంగా ____________ మల్పుకొచ్చుడు.
2. నలుగుట్ల దిరుగాలె ____________ తెల్సుకోవాలె.
3. మధ్యరాత్రి గాంగనే ఒక ____________ ఆల్లింట్లకు జొరవడ్డడు.
4. యీడు ____________ మూస్కోనే అన్ని గనిపెడ్తుండురో.

### ఇ. ఎవరు ఎవరితో అనిరి.

1. మస్తు నేర్చుకున్న. [ ] → [ ]
2. నీ తెల్వి తెల్లారినట్టె ఉంది. [ ] → [ ]

## IV. భాషావగాహన

**అ. కాలాలు గుర్తించి రాయండి.**

1. ఒక పశువుల కాపరి వుండెటోడు. [ ]
2. జెరన్ని పెద్దరికపు మాటలు నేర్చుకుని రాపో. [ ]
3. ఆడ కొంతమంది పెద్ద మనుషులు గూసోని వున్నారు. [ ]

**ఆ. వచనములు మార్చి రాయండి.**

1. పశువులు = [ ]     2. పని = [ ]
3. ముచ్చట = [ ]     4. కండ్లు = [ ]

**ఇ. సంధి చేసి రాయండి.**

1. ఆయనకు + ఏం = [ ]     2. యెదురుంగా + ఒచ్చి = [ ]
3. మాటలు + అంటె = [ ]     4. అప్పుడు + ఆమె = [ ]

## V. లేఖన నైపుణ్యాలు: (అధికార లేఖ)

మీ పాఠశాలకు సమీపంలోనున్న బీడి, సిగరెట్ల దుకాణాన్ని తొలగించవలసినదిగా అభ్యర్థిస్తూ పోలీస్ ఇన్స్పెక్టర్, పోలీస్ స్టేషన్, వడాల, ముంబయి వారికి, కింది అంశాల ఆధారంగా లేఖ రాయండి.

**అంశాలు :-**

- నీ చిరునామా, తేది,
- అధికారి చిరునామా
- సంబోధన
- విషయ వివరణ
- ముగింపు
- ధన్యవాదాలు

**పురుషలు:**

1. ఉత్తమ పురుష : తమను గురించి తెలుపునది.
   ఉదా : నేను, మేము.
   నేను పుస్తకము చదువుచున్నాను.
   మేము ఆడుకొనుచున్నాము.
2. మధ్యమ పురుష: ఎదుటి వారిని గురించి తెలుపునది.
   ఉదా : నీవు, మీరు.
   నీవు ఎచ్చటికి వెళ్ళుచున్నావు.
   మీరు ఎప్పుడు వచ్చారు.
3. ప్రథమ పురుష : ఇతరుల గురించి తెలుపునది.
   ఉదా: అతడు, వారు, వీడు
   వారు నిన్న బయలుదేరి వెళ్ళారు.
   అతడిని అందరూ అనుసరించారు.

**నేనివి నేర్చుకున్నా:**

- ఎదుటి వారి నుండి మనం నేర్చుకోవలసినవి ఎన్నో ఉంటాయి.
- వివిధ ప్రాంతాల మాండలికాలు, యాసలు తెలుగు భాషకు మణిపూసలు.

II5BG6

వి.సూ.: ● అమాయకులుగా ఉండరాదు. ● ప్రపంచ జ్ఞానాన్ని తెలుసుకోవలెను.

# 5. సేంద్రియ సేద్యం

**నేపథ్యం:**

ఏప్రిల్ 28, 2014 నాడు కరీంనగర్ జిల్లాలోని ముస్తాబాద్‌లో నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా ద్వారా డా. పత్తిపాక మోహన్ సంచాలనంలో బడిపిల్లల కోసం కథారచన శిక్షణ శిబిరం (వర్క్ షాప్) జరిగింది. ఆ కార్యక్రమంలో సుమారు పద్నాలుగు గ్రామాల నుంచి వచ్చిన పాఠశాలల పిల్లలు పాల్గొన్నారు. ఆ పిల్లల నుండి సుమారు యాభై కథలు ఆ రోజు చేతికి వచ్చాయి. ఆ కథలలోని ఓ కథే ఈ క్రింది కథ. దీనిని ముస్తాబాద్‌లో 9వ తరగతి చదువుచున్న లోకం భానుప్రసాద్ అనే విద్యార్థి రచించాడు.



అనగనగా ఒక గ్రామంలో రామయ్య, గంగయ్య అనే ఇద్దరు వ్యక్తులు ఉండేవారు. వీరిలో రామయ్యకు రెండు ఎకరాల భూమి ఉండేది. తన ఇంటి వద్ద ఒక గుంత తవ్వి దానిలో పండ్ల, కూరగాయల తొక్కలు, భూమిలో కలిసే ఇతర పదార్థాలు ఆ గుంతలో వేసేవాడు రామయ్య.

అలా వేయడం ద్వారా ఆరు నెలల తరువాత అది కుళ్ళి, కంపోస్టు ఎరువుగా మారింది. దానిని పొలంలో చల్లాడు. అలా చల్లిన తరువాత వరిపొలం వేశాడు. ఈ కంపోస్టు వేసిన తరువాతే పంట దిగుబడి ఎక్కువగా వచ్చింది.

అతని పక్కనున్న గంగయ్య ఇది చూసి ఇతని పొలం ఇంత బాగా పండింది వీడు ఏమని వాయు చేశాడు?" అడుగుదాం అని వచ్చి అడిగాడు. అప్పుడు రామయ్య "నీ వరిపొలం కూడా అలా కావాలంటే నీవు మీ ఇంటి పక్క స్థలంలో ఒక గుంత తవ్వి, ఆ గుంతలో రోజూ మీ ఇంట్లో కోసి పడేసిన కూరగాయల తొక్కలు గాని, మట్టిలో కలిసిపోయే ఇతర చెత్తా చెదారం ఏమి ఉన్నా ఆ గుంతలో వేసి మూడు నెలల తరువాత మీ పొలంలో దాన్ని చల్లడం మొదలు పెట్టు" అన్నాడు.

అప్పటి నుండి రామయ్య చెప్పిన మాటల్ని గంగయ్య విని ఒక సంవత్సరం అలా చేసి చూశాడు. చూస్తే గంగయ్య పంట కూడా అధిక మొత్తంలో పెరిగి అతనికి పంట దిగుబడి ఎక్కువ వచ్చింది.

అలా వారిద్దరిని చూసి చుట్టు పక్కల వాళ్ళు అందరూ అలానే చేశారు. దీంతో ఊళ్ళో వాళ్ళంతా అలాగే చేయడం మొదలు పెట్టారు.

అలాగే రామయ్య ఆ రైతులందరికి మరో విషయం తెలియజేశారు. మన పంట చేనుపై గనుక కీటకాలువంటి ఇతర పురుగులు కనిపిస్తే క్రిమిసంహారక మందులు వాడనవసరం లేదు. పొలం మధ్యలో కట్టెలు వంటివి గనుక పాతినట్లయితే, ఆ కొయ్యలపైన కొంగలు, పిచ్చుకలు వచ్చి కూర్చొని పురుగులను తినేస్తాయి. అలాగే రైతులకు, పంటకు లాభం కలిగేలా చేస్తాయి. ఒకవేళ కృత్రిమ మందులు కనుక వాడితే ఏ రోగం వస్తుందో తెలియదు."

ఈ విషయాలన్ని రామయ్య చెప్పినట్లే ఊళ్ళోవాళ్ళు పాటించారు. ఇక వారు కొన్ని రోజుల తరువాత ఆస్తిపరులు అయ్యారు. ఆ ఊరు మొదట పల్లెటూరుగ ఉండేది. క్రమంగా పెద్ద గ్రామంగా మారింది.

## I. వినండి–సంభాషించండి.

1. వివిధ రకాల ఆధునిక వ్యవసాయపద్ధతులను పేర్కొనండి.
2. పంట దిగుబడి బాగా రావడానికి మనమేమి చేయవలెనో చర్చించండి.
3. కీటకములు, పురుగుల బారినుండి పంటలను ఎలా రక్షించుకొనవలెనో చెప్పండి.

## II. చదవండి–ఆలోచించండి–రాయండి.

**పదజాలం పెంపొందించుకుందాం.**

గుంత = గొయ్యి, గుంట; అధికం = ఎక్కువ; క్రిమిసంహారక = పురుగులను చంపు; ఆస్తిపరులు = డబ్బుగలవారు.

## III. కృత్యం:

**పాఠ్యభాగంలోని కింది పరిచ్ఛేదాన్ని చదివి, సూచనానుసారం కృత్యాలు చేయండి.**

అ. అల్లిక

రామయ్య గుంత తవ్వి అందులో వేసినవి

పుట సంఖ్య 34– లోని "అనగనగా ఒక ..... నుండి .... మొదలు పెట్టారు"... వరకు.

ఆ. వ్యతిరేక పదాలు రాయండి.

1. ఎగుబడి X ______ 2. ఎక్కువ X ______

3. చివర X ______ 4. అధికము X ______




ఇ. స్వీయస్పందన:

రామయ్య తన పొలంలో పంట బాగా దిగుబడి రావడానికి చేసిన ప్రయత్నాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

## IV. వినండి–చర్చించండి–రాయండి.

అ. **జవాబు రాయండి.**

1. గంగయ్య ఏమని ఆలోచించాడు?
2. రామయ్య తన ఇంటి వద్ద ఎరువును ఏ విధంగా తయారు చేశాడు?
3. రామయ్య, గంగయ్యకు ఇచ్చిన సలహా ఏమిటి?
4. రామయ్య ఊళ్ళో రైతులకు తెలియ చేసిన విషయాలు ఏమిటి?

ఆ. **ఎవరు ఎవరితో పలికిరి.**

1. "మరో మూడు నెలల తరువాత మీ పొలంలో దాన్ని చల్లడం మొదలు పెట్టు". ______ → ______
2. మన పొలాలకు క్రిమి సంహారక మందులు వాడనవసరం లేదు. ______ → ______

ఇ. **అల్లిక**

రైతులు పంటలకు లాభం కలిగేందుకు రామయ్య చెప్పిన విషయాలు.

## V. స్వీయస్పందన

1. నీవు రైతువైతే పంట ఎక్కువగా రావడానికి ఏమేమి చేస్తావు?
2. మీ ఊరికి వెళ్లినపుడు ఎవరైనా ఒక రైతుని కలిసి ముఖాముఖి చర్చ జరుపుము.

## VI. భాషావగాహన

### అ. కాలాలను గుర్తించి రాయండి.

1. మూడు నెలల తరువాత మీ పొలంలోదాన్ని చల్లడం మొదలు పెట్టు.
2. రామయ్య రైతులకు సలహా ఇస్తున్నాడు.
3. రామయ్య చెప్పినట్లే ఊళ్ళో వాళ్ళు పాటించారు.

### ఆ. గీతగీసిన పదాల భాషాభాగాలను రాయండి.

1. గంగయ్య పంట కూడా దిగుబడి ఎక్కువ వచ్చింది.
2. అలాగే రైతులకు లాభం కలిగేలా చేస్తాయి.
3. తన ఇంటివద్ద ఒక గుంతను తవ్వాడు.

### ఇ. సామాన్య, సంయుక్త వాక్యాలను గుర్తించుము.

1. రామయ్య గుంతలో కూరగాయలు, ఇతర పదార్థాలు వేసేవాడు.
2. గంగయ్య, తన పొలంలో కూడా ఎరువులు చల్లాడు.
3. పొలంలో కొయ్యలపైన కొంగలు, పిచ్చుకలు కూర్చుంటాయి.

### ఈ. వాచకాలు రాయండి.

1. రామయ్య = 2. కీటకాలు = 3. రైతు =

### ఉ. కింద గుర్తించబడిన ప్రత్యయాలు ఏ విభక్తులకు చెందినవో రాయండి.

1. ఎరువును పొలంలో చల్లాడు.
2. పిచ్చుకల వలన పొలంలో పురుగులు ఉండవు.

## VII. సృజనాత్మకత

1. ఒక చిన్న డబ్బాలో మట్టిపోసి, ఏవేని విత్తనాలు, గింజలు జల్లి అవి ఎలా మొలకెత్తి మొక్కలుగా వస్తున్నాయో గమనించండి.
2. ఆహార పంటలు, వాణిజ్య పంటలు మొదలగు వాటిని గురించి అంతర్జాలం ద్వారా సమాచారం సేకరించండి.

## VIII. లేఖన నైపుణ్యాలు:

### ఆత్మకథ

"రైతు దేశానికి వెన్నెముక". కింది అంశాల ఆధారంగా రైతు ఆత్మకథ రాయండి.

**అంశాలు:**

నేను – రైతును – తెల్లవారు ఝామున – నాగలి – నా వృత్తి – ప్రవృత్తి – దుక్కి – విత్తులు జల్లటం – నారు – నీరు – ఎరువులు – పంట బలంగా – పంట కోసి – నూర్చి – ప్రజల ఆకలి – దేశానికి వెన్నెముక – జై కిసాన్ – స్ఫూర్తి.

**నేనివి నేర్చుకున్నా:**

- సేంద్రియ వ్యవసాయం.
- రైతు దేశానికి వెన్నెముక.


ఉ.సూ.: భారతదేశానికి వ్యవసాయము ముఖ్యమైన వృత్తి. వ్యవసాయము ఆధునిక పద్ధతుల ద్వారా ఎలా అభివృద్ధి చేయాలో విద్యార్థులకు తెలపండి.
వి.సూ.: 'రైతు దేశానికి వెన్నెముక' అనే విషయాన్ని గ్రంథ పఠనము ద్వారా తెలుసుకోండి.

IIE7HT

# 6. చప్పట్లు కొట్టండి!

ఈ కథ ఉన్నది ఉన్నట్లుగా చదివితే అర్థం బోధపడదు. కథాక్రమాన్ని బట్టి ఆలోచిస్తే అక్కడ ఉండాల్సిన పదం ఏమిటో అవగతమవుతుంది. దానివల్ల పద ప్రయోగం, వాక్య నిర్మాణం, ఆలోచనా శ్రద్ధ అలవడుతాయనడంలో అతిశయోక్తి లేదు.

''నాకున్న వ్యాధులు తగ్గటానికి కట్టల కట్టలు డబ్బులు డాక్టర్లకు, మందులకు కుమ్మరించాలి. రోజుకి రెండు **సార్లు** భోజనం చేయడమే గగనమైపోతుంటే డబ్బులెలా తీసుకురాను. నాకున్న మానసిక వ్యాధిని, హృదయ వ్యాధిని నయం చేసుకొని జీవితాన్ని **సత్ఫలితాలు** చేసుకోవడం జరిగే పనేనా'' అనుకుంటూ విచారంగా నడుస్తున్న జాము ఏవో శబ్దాలు విని ఆగిపోయాడు. ''ఎక్కడో చప్పట్లు కొడుతున్నట్లున్నారు. ఎవరో పెద్దమనిషి వేదికనెక్కి ఉపన్యాసంలో తనకున్న ప్రతిభను ప్రదర్శించి ఉంటాడు. అందుకు స్పందించిన ప్రజలు తమ అభినందనను **బజాజ్** ధ్వనుల ద్వారా తెలియచేస్తున్నట్టుంది. అలా వెళ్ళి చూసొస్తాను'' అనుకొని **పరస్పరం** వెళ్ళి అక్కడ దృశ్యం చూసి ఆశ్చర్యపడ్డాడు. అక్కడ ఓ ఎనభై ఏళ్ళ వ్యక్తి అక్కడున్న వారితో చప్పట్లు కొట్టిస్తూ అప్పుడే అక్కడకు వచ్చిన జామూతో, ''రండి! రండి!! మీరటువైపు నిలబడి రెండు వందల **రెండు** చప్పట్లు కొట్టండి'' అని సూచించాడు. కాసేపయినాక ఆయన అందరినీ ఉద్దేశించి మాట్లాడుతూ, ''ఇలా చేతులు చరచడం ఓ యోగాసనం. ఈ ప్రక్రియ ద్వారా హృదయ వ్యాధులు, మానసిక వ్యాధులు, **సుఖమయం,** మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధుల నుంచి విముక్తి పొందవచ్చు. రక్తనాళాల్లో ఏర్పడిన అవరోధాల్ని నిర్మూలించి, రక్త ప్రసరణ వేగిరపరచడం ద్వారా వ్యాధులను ఎదుర్కొనవచ్చు. అందుకు ఈ చప్పట్ల వైద్యం ఎంతగానో ఉపయోగపడుతుంది. **అటుగా** చేతుల్ని ఒకదానితో ఒకటి చరచడం ఎంతో ముఖ్యం. రెండు చేతుల వేళ్ళు కూడా **ఉబ్బసం** గట్టిగా తాకాలి. ఈ వైద్యాన్ని కొత్తగా ప్రారంభించిన వాళ్ళు మొదటి రోజున కనీసం 200 నుంచి 300 పర్యాయాలు చేతులు చరచాలి. ఆ సంఖ్యను క్రమంగా పెంచవచ్చు. వేగం మాత్రం నిముషానికి 60 నుంచి 100 చప్పట్లు ఉండాలి. ప్రతిరోజు ఇరవై నిమిషాలకు తగ్గకుండా ఈ పద్ధతిని పాటిస్తే **కరతాళ** వస్తాయి.'' అని చెప్పి ఆయన అక్కడ నుంచి వెళ్ళి పోయాడు. జాము అక్కడున్న ఓ వ్యక్తితో, ''ఇంతకి ఈయన ఎవరండీ?'' అని ప్రశ్నించాడు. అప్పుడా వ్యక్తి ''ఈయన పేరు క్రిషన్ చందర్ **పూటలా** ఈయన కనిపెట్టిన ఈ ప్రక్రియ 1997లో లిమ్కా బుక్ రికార్డ్స్‌లో నమోదైంది'' అని చెప్పాడు. తరువాత అక్కడ నుండి బయలుదేరిన జాము, ''ఇక నుంచీ చప్పట్లు కొట్టి నా వ్యాధుల్ని తరిమేస్తాను'' అనుకున్నాడు నూతనోత్సాహంతో.



**సమాధానాలు** : పూటలా, సుఖమయం, కరతాళ, అటుగా, సార్లు, ఉబ్బసం, రెండు పరస్పరం, సత్ఫలితాలు, బజాజ్

**I. వినండి-సంభాషించండి.**

1. మీకు తెలిసిన కొన్ని ఆటల పేర్లను చెప్పండి.
2. ఏయే ఆటలలో వ్యాయామ ఉపాధ్యాయులు చప్పట్లు కొట్టిస్తారు?
3. చప్పట్లు కొట్టుట వలన ఉపయోగమేమిటో చెప్పండి.

**II. చదవండి-ఆలోచించండి-రాయండి.**

**పదజాలం పెంపొందించుకుందాం.**

సత్ఫలితాలు = మంచి ఫలితాలు; ప్రతిభ = గొప్పదనం; ధ్వని = శబ్దం; పరస్పరం = ఒకరినొకరు; అవరోధాలు = అడ్డంకులు; కరతాళధ్వనులు = చప్పట్లు; తరిమేస్తాను = పారద్రోలుతాను.

**III. వినండి - చర్చించండి-రాయండి.**

**అ. జవాబులు రాయండి.**

1. జాము విచారానికి కారణమేమి?
2. వేదికపై నున్న వ్యక్తి అక్కడున్న వారికి ఏమని సూచించాడు?

**ఆ. ఎవరు ఎవరితో పలికిరి.**

1. ఆ సంఖ్యను క్రమంగా పెంచవచ్చు.
2. ఇంతకీ ఈయన ఎవరండీ?

**IV. స్వీయవ్యక్తీకరణ**

1. జాము ఏమని తలుస్తూ వేదిక వద్దకు వెళ్ళాడు?
2. చప్పట్ల వైద్యాన్ని గురించి బజాజ్ ఏమని చెప్పాడు?
3. చప్పట్లు చరిచే పద్ధతి.

**V. భాషావగాహన**

**అ. సామాన్య, సంయుక్త వాక్యాలను గుర్తించి రాయండి.**

1. నా మానసిక వ్యాధి, హృదయవ్యాధి నయం కావాలి. ____________
2. ప్రజలు తమ అభినందనను తెలియచేశారు. ____________

**ఆ. కింది వాక్యాలు ఏకాలమో గుర్తించి రాయండి.**

1. ఇక నుంచి చప్పట్లు కొట్టి నా వ్యాధుల్ని తరిమేస్తాను. ____________
2. జాము అక్కడ దృశ్యం చూసి ఆశ్చర్యపడ్డాడు. ____________

**ఇ. కింది పదాలను సొంత వాక్యాలలో ఉపయోగించండి.**

1. కుమ్మరించు
2. ఎదుర్కొను
3. నిర్మూలించు

**ఈ. కింది పదాల్ని విడదీసి రాయండి.**

1. సత్ఫలితాలు = ________ + ________
2. నూతనోత్సాహం = ________ + ________
3. అక్కడున్న = ________ + ________
4. నాకున్న = ________ + ________

**VI. లేఖన నైపుణ్యాలు: అనధికార లేఖ**

నీకు నచ్చిన ఆట గురించి కింది అంశాల ఆధారాంగా మిత్రుడు/మిత్రురాలికి లేఖ రాయుము.

**అంశాలు :-** ● నీ చిరునామా, ● తేది, ● సంబోధన, ● విషయ వివరణ, ● ముగింపు, ● మిత్రుని/మిత్రురాలి చిరునామా.

**VII. జట్టుపని**

విద్యార్థులు జట్లుగా ఏర్పడి పాఠశాల ఆట స్థలంలో వివిధ రకాల వ్యాయామ, యోగా పద్ధతులు నేర్చుకోండి. ప్రదర్శించండి.

**నేనివి నేర్చుకున్నా:**


- ఆరోగ్యమే మహాభాగ్యం
- ఆరోగ్యసూత్రాలను పాటించుట.

**వి.సూ.:** ● ప్రతి రోజు వ్యాయామం చేయవలెను. ● ఆటలలో చురుకుగా పాల్గొనవలెను.

IIN3JG

# 7. సైకిలు (ఆత్మకథ)

చిన్నాదమ్మా! చిన్నాది!
చిన్న సైకిల్ కొన్నాది.
రోడ్డు మీదికి వెళ్ళింది
భయపడకుండా పడిపోకుండా
రయ్యి... రయ్యి...న తొక్కింది.
కొట్టు వద్దకు వెళ్ళింది.
చాక్లెట్లెన్నో కొన్నాది. .................................... ఇలా



పిన్నలకే కాదు పెద్దలకు కూడాఉపయోగపడే 'సైకిల్'ని నేను. మానవశక్తితో నడపబడే ఒక సాధారణమైన రవాణా సాధనాన్ని నేను. నాకు రెండు చక్రాలు ఉంటాయి. కాబట్టి నన్ను 'ద్విచక్ర వాహనం' అని కూడా అంటారు. నేను దాదాపు 300 సంవత్సరాల క్రితం జన్మించాను. మొదట్లో పెద్ద ఆకారంలో ఉండేదాన్ని. తరువాత మరింత చిన్నగాను, వేగంగా పోయేలాగా తయారు చేయబడ్డాను. మెల్లమెల్లగా పరిణామం చెందుతూ వచ్చాను. నాలో ఒకటొకటిగా రబ్బరు టైర్లు, క్రాంక్, పెడల్, పళ్ళ చక్రం, గొలుసు, స్పోక్‌లు, బాల్‌బేరింగ్‌లు, స్ప్రింగ్ సీటు, గేర్లు వెలిసి అధునాతనంగా తయారయ్యాను.

చిన్న పిల్లలకు మొదటి వాహనం కొయ్య గుర్రమైతే, రెండో వాహనాన్ని మాత్రం నేనే. పెద్దలు పిల్లలకు సైకిలు మాత్రం ఖచ్చితంగా కొనిస్తారు. మొదట్లో సైకిల్ మీద నుంచి కింద పడ్డా ఆత్మవిశ్వాసంతో తిరిగి ధైర్యంగా ఎక్కి తొక్కారంటే ఇక అంతే. మీకు, నాకు శాశ్వతంగా స్నేహం కుదిరినట్టే. అమ్మ దుకాణానికెళ్ళి పాలు తెమ్మంటే పాలుమాలకుండా ఉత్సాహంగా నాపై స్వారీచేస్తూ ట్రింగ్...ట్రింగ్ మంటూ వెళ్తారు. ఇంట్లో నేనుంటే ఇలా పనులన్నీ చక-చకా జరుగుతాయి కదా!

అంతేకాదు నన్ను నడపటానికి ఇంధనం అవసరం లేదు. అందువల్ల ఖర్చు కూడా లేదు. ఏదో చిన్నా-పున్నా రిపేర్లు, పంక్చర్లు అయినా సునాయాసంగా నన్ను ఎత్తుకొని తీసుకెళ్ళొచ్చు. తక్కువ ఖర్చుతో బాగు చేయించుకోవచ్చు. నన్ను తోలడానికి లైసెన్స్ కూడా అక్కర్లేదు. అందుకే చిన్న పిల్లల దగ్గర్నుండి అమ్మమ్మ, తాతయ్యలవరకూ అందరూ నన్ను ఇష్టపడతారు. పాఠశాలలు, కాలేజీలు, దుకాణాలు ఒకటేమిటి! ఎక్కడికంటే అక్కడికి 'సై' అంటూ వెళతాను. అమ్మతో, నాన్నతో లేదా తాతయ్యతో, అక్క, అన్న ఇలా ఎవరితోనైనా ఇద్దరిద్దరుగా వెళతారు. పుస్తకాలు, సంచులు ఒకటేమిటి ఎన్నైనా నా ముందరుండే బుట్ట లేదా వెనకాల స్టాండులో పెడితే చక్కగా మోస్తాను.

మీరు నన్ను ప్రతిరోజు చెమట వచ్చేవరకు తొక్కితే మీ ఊపిరితిత్తుల కార్యదక్షత పెరుగుతుంది. చెమటవల్ల శరీరంలో అధికంగా ఉన్న కొవ్వు కరుగుతుంది. రోగనిరోధక శక్తి (ఇమ్యూనిటీ) పెరుగుతుంది. కాలి కండరాలు బలపడతాయి. ఆరోగ్యంగా ఉంటారు. ఇలా వైయక్తికంగానే గాక సమాజానికి కూడా ఎంతో ఉపయోగపడతాను. ఎలాగో తెలుసా!

ఎక్కువ సంఖ్యలో సైకిళ్ళను ఉపయోగించడంవల్ల ట్రాఫిక్ జాం తగ్గుతుంది. ఇంధనం పొదుపు అవుతుంది. ఇంధనాలతో నడిచే వాహనాలు కాలుష్యాన్ని పెంచుతాయి. సైకిళ్ళను అధికంగా ఉపయోగించడం ద్వారా ఈ సమస్యను తగ్గించవచ్చు. విదేశాలలో నన్ను కోకొల్లలుగా ఉపయోగిస్తున్నారు. రేసింగ్ సైకిళ్ళు, పర్యటన సైకిళ్ళు ఇలా వివిధ అమరికలలో వివిధ రకాలుగా ప్రత్యక్షమౌతున్నాను. ఎవరికి ఏరకం కావాలో అలాంటివి ఎన్నుకోవచ్చు. మరెందుకు ఆలస్యం. ఎంచుకోండి నచ్చిన రకాన్ని. రయ్యి.... రయ్యి.... మంటూ ముందుకు సాగండి. ప్రాణాంతక సమస్యగా పరిణమించిన వాయు కాలుష్యాన్ని అరికట్టండి.

**I. వినండి–సంభాషించండి.**




1. కొన్ని రవాణాసాధనాల పేర్లను చెప్పండి.
2. ఇంధనం అవసరం లేకుండా నడిచే కొన్ని రవాణా సాధనాలను చెప్పండి.

**II. చదవండి–ఆలోచించండి–రాయండి.**

**పదజాలం పెంపొందించుకుందాం.**




కొట్టు = అంగడి, దుకాణం; పరిణామం = మార్పు;
అధునాతనం = ఈకాలానికి సంబంధించిన; పొలుమాలు = సోమరితనం పొందు, బద్ధగించు, జబ్బుపడు; సునాయాసంగా = చాలా సులభంగా; అరికట్టు = నిరోధించు.

**III. వినండి–చర్చించండి–రాయండి.**

**అ. జవాబు రాయండి.**

1. అధునాతనంగా సైకిల్‌లో వెలిసిన భాగాలు.
2. సైకిలంటే చిన్నపిల్లల దగ్గర్నుండి అమ్మమ్మ, తాతయ్యల వరకు ఇష్టపడతారు – వివరించండి.



3. సైకిలు వలన కలుగు ఉపయోగాలను గూర్చి రాయండి.

**ఆ. కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి.**

1. నన్ను తోలడానికి లైసెన్స్ అవసరము. (    )
2. నన్ను తొక్కడం వలన కాలికండరాలు బలపడతాయి. (    )
3. ఎక్కువ సంఖ్యలో సైకిళ్ళను ఉపయోగించడం వల్ల ట్రాఫిక్‌జాం పెరుగుతుంది. (    )
4. ఇంట్లో నేనుంటే పనులన్నీ చకచకా జరుగుతాయి. (    )




**ఇ. స్వీయవ్యక్తీకరణ**

1. వాయుకాలుష్యాన్ని ఎట్లు అరికట్టవచ్చునో మీ సొంతమాటల్లో రాయండి.
2. గొడుగు ఆత్మకథను గురించి నీ సొంతమాటల్లో రాయుము.

**IV. భాషావగాహన:**

**అ. కింది పదాలను విడదీసి రాయండి.**



1. ఒకటేమిటి　　2. ప్రాణాంతక　　3. తయారయ్యాను

**ఆ. కింది వాక్యాలు సామాన్య/సంయుక్తములలో ఏరకమునకు చెందినవో రాయండి.**

1. నాకు రెండు చక్రాలుంటాయి. [          ]
2. నేను పుస్తకాలు, సంచులు చక్కగా మోస్తాను. [          ]



**ఇ. కింది వాక్యాలలోని ప్రత్యయాలు ఏవిభక్తులకు చెందినవో రాయండి.**

1. ఇంధనాలతో నడిచేవాహనాలు కాలుష్యాన్ని పెంచుతాయి. [          ]
2. చెమట వల్ల శరీరంలో అధికంగా ఉన్న కొవ్వు కరుగుతుంది. [          ]

**నేనివి నేర్చుకున్నా.**

- సైకిల్ పుట్టుపూర్వోత్తరాలు.
- సైకిల్ ఉపయోగాలు.

IIHYL4

> **ఉ.సూ.:** ఇతర ఉపయోగకరమైన వాహనాల గురించి వివరించండి.
> **వి.సూ.:** వాహనాలను అవసరమైనప్పుడే ఉపయోగించుకొనవలెను.

# 8. యే ఆవ్ రా బావా?

**నేపథ్యం:-**

తరచి చూస్తే భాషలలో కూడా బోలెడు గమ్మత్తు ఉంటుంది. ఒక భాషలోని పదాలు మరొక భాషలో వేరే అర్థాన్ని సూచిస్తాయి. ఉదా: కన్నడంలో 'సాకు' అంటే 'చాలు' అని అర్థం. అదే పదానికి తెలుగులో 'పెంచడం' అని అర్థం. తమిళంలో 'నల్ల' అంటే 'మంచి' అని అర్థం. అదే తెలుగులో 'నలుపు' అని అర్థం.

ఒక రోజు శ్రీ కృష్ణదేవరాయలు తన ఆస్థానంలో కొలువు దీరారు. కొలువంతా మంత్రులతో, సేనాపతులతో, పండితులతో, కవులతో కిటకిటలాడుతోంది. రాయలు కవులవైపు చూచారు. వాళ్ళకేదైనా మంచి పరీక్ష పెట్టాలనుకున్నారు.

"నేను ఒక ప్రశ్న వేస్తాను. దీనికి ఎవరు జవాబు చెవుతారో వాళ్ళని కవుల్లోకెల్లా గొప్పవాడని గుర్తించి సభలో సన్మానము చేస్తాము" అన్నారు.

సన్మానం అనగానే కవులందరికీ ఆశ పుట్టింది. అంతలోనే రాజుగారు ఎలాంటి ప్రశ్న వేస్తారో, దానికి జవాబు చెప్పలేకపోతే పరువెక్కడ పోతుందోనని భయం కూడా పట్టుకుంది.

రాయలవారు వేసిన ప్రశ్న ఇది:

ఒక వాక్యం ఉండాలి. అందులో అయిదు అక్షరాలు ఉండాలి. విడివిడిగా చూస్తే ప్రతి అక్షరానికి అర్థం ఉండాలి. అది ఒకే అర్థమై ఉండాలి. ఆ అయిదు అక్షరాలు అయిదు భాషల్లో ఉండాలి. అన్ని అక్షరాలు కలిపి చదివితే మరొక అర్థం రావాలి. సభలోని కవులందరికీ మతిపోయినట్లయింది.

అయిదక్షరాలుంటే ప్రతి అక్షరానికి అర్థం ఉంటుందా? అది కూడా ఒకే అర్థం ఉంటుందా? ఇది చాలక అయిదు భాషలా? అంతా తికమకగా ఉంది. ఎవ్వరికీ ఏ ఆలోచనా తోచలేదు.


'సరే, ఈ రోజు చెప్పలేకుంటే వారం రోజుల తర్వాత చెప్పండి' అన్నారు రాయలవారు. కవులందరు రాత్రింబవళ్ళు దీన్ని గురించే ఆలోచించడం ప్రారంభించారు. ఎక్కడెక్కడి గ్రంథాలు తిరగేశారు. రకరకాల భాషా పండితుల్ని అడిగారు. తల బాదుకున్నారు. అయినా జవాబు చిక్కలేదు.

రామలింగడికి దీనికి జవాబు చెప్పి ఎలాగైనా సన్మానం కొట్టెయ్యాలని ఉంది. అతడు ప్రతి క్షణం దీన్నే ఆలోచించసాగాడు. ఎవరు ఏం మాట్లాడినా ప్రతి అక్షరాన్నీ పరిశీలించసాగాడు. రాత్రంతా అదే ఆలోచనలో ఉన్నాడు. ఇంట్లో అయితే ఎవరో ఒకరు వచ్చి ఆటంకపరుస్తారు. అందుకని పశువులపాకలో మంచం వేసుకుని ఆలోచించసాగాడు.

ఒకరోజు అర్ధరాత్రి కావచ్చింది. ఆ సమయంలో పాకలో ఒక ఆవు ఈనింది. ఆవుకు మంచి కోడెదూడ పుట్టింది. చూడముచ్చటగా ఉంది.

రామలింగడు సంతోషంతో తన బావమరిదికి చెపుదామనుకున్నాడు. 'బావా! బావా! ఆవు ఈనిందిరా' అని కేక వేశాడు.

రామలింగడి బావమరిది మంచి నిద్రలో ఉన్నాడు.




బావగారి అరుపులకు ఉన్నట్లుండి నిద్రలేచాడు. నిద్ర మత్తులోనే కళ్ళు నలుపుకొంటూ 'యే ఆవ్‌రా బావా' అన్నాడు. అంటే 'ఏ ఆవు ఈనింది రా' అని అతని ఉద్దేశం.

రామలింగడికి ఈ వాక్యంలో ఏదో తమాషా ఉన్నట్లనిపించింది. అతనికి కావల్సింది ఇందులో దొరికిందనిపించింది. దానినే మననం చెయ్యసాగాడు.

ఇందులో అయిదు అక్షరాలున్నాయి. ఏ, ఆవ్, రా, బా, వా.

వీటిలో రామలింగడికి కావాల్సినవి ఉన్నాయి. ఇంకేం? రామలింగడు పొద్దున్నే నిద్రలేచాడు. తొందరగా కాలకృత్యాలు తీర్చుకున్నాడు. హుషారుగా కొలువుకు బయల్దేరాడు. కొలువు ఎప్పటి లాగే కిటకిటలాడుతోంది.

రాయలవారు కవులవైపు చూశారు. ''ఈ రోజైనా జవాబు చెపుతారా? అందరూ సిద్ధమా? అని ప్రశ్నించారు. కవులెవ్వరూ ఉలకలేదు, పలకలేదు. రామలింగడు మాత్రం లేచి నిలబడ్డాడు. నేను జవాబు చెపుతానన్నాడు.



'చమత్కారం చేసి సరిపెట్టడంగాదు, సరేనా?' అన్నారు రాయలవారు. ''లేదు రాజా! అయిదు భాషల్నీ చిలికి పారేశాను. అందులోంచి వెన్న తీశాను. చూస్తారుగా'' అన్నాడు. జనం అందరూ 'ఇతగాడు ఏం చమత్కారం చేస్తాడో' అని రామలింగడి వైపు చూస్తున్నారు.

రామలింగడు ''మీ ప్రశ్నకు 'యే ఆవ్ రా బావా' అనేది జవాబు'' అన్నాడు. అందరూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. 'ఇందులో ఏముంది? ఆవులు, బావలు తప్ప' అని గొణుక్కోసాగారు.

రామలింగడు దానికి వివరణ ఇచ్చాడు.

**'యే'** అంటే మరాఠీ భాషలో **'రా'** అని అర్థం.

**'ఆవ్'** అంటే హిందీ భాషలో **'రా'** అని అర్థం.

**'రా'** అంటే తెలుగు భాషలో **'రా'** అని అర్థం.

**'బా'** అంటే కన్నడ భాషలో **'రా'** అని అర్థం.

**'వా'** అంటే తమిళ భాషలో **'రా'** అని అర్థం.

''ఈ అయిదు అక్షరాలు అయిదు భాషలవి. అన్నిటికి 'రా' అనే అర్థం. అన్నిటినీ కలిపితే 'యే ఆవురా బావా' అని తెలుగులో అర్థం ఉండనే ఉంది.''

రామలింగడి వివరణకు జనం ఆశ్చర్యంతో ఆనందంతో కొట్టిన చప్పట్లతో సభ మారుమోగింది. రాయల వారికి కూడా పట్టరాని సంతోషం కలిగింది. తన కొలువులో ఇంతటి కవి పండితులున్నారని ఆయన మురిసిపోయారు. రామలింగడిని ఘనంగా సన్మానించారు.

## I. వినండి-సంభాషించండి.

1. తెలుగు సాహిత్యానికి సేవచేసిన కొందరు రాజుల పేర్లు చెప్పండి.
2. కృష్ణరాయలు తెలుగు గొప్పదనాన్ని తెలిపిన విధము.
3. అష్టదిగ్గజ కవులు ఎవరి ఆస్థానంలో ఉండేవారు?
4. పూర్వం రాజులు కవులను ఎలా గౌరవించేవారు? ప్రస్తుత కాలంలో ఏ విధంగా గౌరవిస్తున్నారు?

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### పదజాలం పెంపొందించుకుందాం.

తలబాదుకొను = తీవ్రంగా ఆలోచించు; ఆటంకము = అడ్డు; ఈనుట = కనుట;
మననం = తిరిగి జ్ఞప్తికి తెచ్చుకొనుట; చిలుకు = మదించు; గొణుగు కోవటం = వినబడకుండా మాట్లాడటం;
ఘనంగా = గొప్పగా;

## III. వినండి-చర్చించండి-రాయండి.

### అ. జవాబులు రాయండి.

1. రాయలు కొలువులోని వారిని ఏమని ప్రశ్నించాడు?
2. రాయలు సన్మానం అనగానే కవులకు ఏమనిపించింది?
3. రామలింగడు బావమరిదితో ఏమని పలికెను?
4. రామలింగని బావమరిది పలికిన మాటలలో ఎన్ని అక్షరాలున్నాయి?
5. యే, ఆవ్, రా, బా, వా అను అక్షరాలను రామలింగడు వివరించిన విధం.

### ఆ. ఎవరు ఎవరితో పలికిరి.

1. నేనొక ప్రశ్న వేస్తాను.
2. యే ఆవ్ రా బావా
3. ఈ రోజైనా జవాబు చెపుతారా ?
4. అయిదు భాషలను చిలికి పారేశాను.

### ఇ. అల్లిక

రాయలవారు అడిగిన ప్రశ్నకు ఉండవలసిన లక్షణాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | | |

## IV. స్వీయస్పందన :

రాయలు - రామలింగని సన్మానించడంపై నీ స్పందన తెలియజేయుము.

## V. భాషావగాహన

### అ. కింది వాక్యాలలో గుర్తింపబడిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1. కవుల కేదయినా మంచి పరీక్ష పెట్టాలను కున్నారు.
2. అతడు ప్రతి క్షణం దీన్నే ఆలోచించసాగాడు.
3. తొందరగా కాలకృత్యాలు తీర్చుకున్నాడు.
4. రాయలు కవులవైపు చూశారు.

### ఆ. వచనం మార్చి రాయండి.

1. జవాబు 2. కవులు 3. వాక్యము 4. అక్షరాలు 5. గ్రంథాలు 6. భాష

### ఇ. సామాన్య, సంయుక్త వాక్యములను గుర్తించండి.

1. కవులందరికి ఆశ పుట్టింది. [ ]
2. నేను జవాబు చెపుతాను. [ ]
3. అయిదు భాషల్ని చిలికి పారేశాను అందులోంచి వెన్న తీసాను. [ ]

### ఈ. కింది పదాలను విడదీసి రాయండి.

1. వాళ్ళ కేదయినా = ________ + ________
2. పరువెక్కడ = ________ + ________
3. రాత్రంతా = ________ + ________
4. కవులెవ్వరు = ________ + ________

### నేనివి నేర్చుకున్నా:

- తీవ్రమైన ఆలోచనతో సమస్యకు పరిష్కారం గ్రహించవచ్చు.
- పరీక్షలను ఎదుర్కొన్నప్పుడే తెలివితేటలు అభివృద్ధి చెందుతాయి.
- ఏ సమస్యనైనా ఎదుర్కొనుటకు తయారై ఉండవలెను.
- ఏ పనియైనను ఆలోచించి చేయవలెను.

IJ6UHR

వి.సూ.: గ్రంథాలయంలోని అక్బర్ - బీర్బల్ కథలు; తెనాలి రామలింగని కథలు మొదలగువానిని చదివి రసాస్వాదన చేయండి.

# వ్యాకరణము

**అచ్చులు:**

'అ' నుండి 'ఔ' వరకు గల అక్షరములను స్వరములు అందురు. వీనినే ప్రాణములు అని కూడా అందురు.

**హల్లులు :**

'క' నుండి 'క్ష' వరకు గల అక్షరములను వ్యంజనములు అందురు. వీనిని ప్రాణులు అని కూడా అందురు.

ప్రతి హల్లు నందు అచ్చు తప్పనిసరిగా వుండును. ప్రాణము లేనిచో ప్రాణిగా గుర్తింపబడదు.

అట్లే అచ్చులేనిచో హల్లు ఉచ్చరింపబడదు.

అందు 'క' నుండి 'మ' వరకు గల అక్షరములను 5 వర్గములుగా విభజింపవచ్చు

1. క వర్గము – క ఖ గ ఘ ఙ
2. చ వర్గము – చ ఛ జ ఝ ఞ
3. ట వర్గము – ట ఠ డ ఢ ణ
4. త వర్గము – త థ ద ధ న
5. ప వర్గము – ప ఫ బ భ మ

**1. పరుషములు:**

వర్గాక్షరములోని మొదటి అక్షరములు, ఇవి కఠినముగా పలుకబడును.

'క చ ట త ప'.

**2. సరళములు:**

వర్గాక్షరములలోని మూడవ అక్షరములు, ఇవి తేలికగా పలుకబడును.

'గ జ డ ద బ'

**3. స్థిరములు:**

పరుష సరళములు కానివి స్థిరములు.

**పదము :** కొన్ని అర్థవంతమైన అక్షరములు కలియగా ఏర్పడినది పదము.

ఉదా : కమల

క్ + అ = క, మ్ + అ = మ, ల్ + అ = ల = కమల అయినది.

**వాక్యము :** అర్థవంతమైన పదము లేదా పదాల సముదాయము వాక్యము.

ఉదా : నేను పాఠము చదువుచున్నాను.

**వాక్యాంగములు :** కర్త, కర్మ, క్రియ అను వానిని వాక్యాంగములందురు.

**కర్త :** పని చేయువాడు కర్త.

ఉదా: పావని పాటను పాడెను.

పాడినది పావని, క్రియను, చేసినది పావని కనుక, పావని కర్త అయ్యింది.

**కర్మ:** ఫలితము పొందు వాడు కర్మ ఎవరిని, దేనిని అని ప్రశ్నించుకొనగా వచ్చు సమాధానము కర్మ. దేనిని పాడెను అనగా వచ్చు సమాధానము 'పాట' కనుక పాట అనునది కర్మ.

**క్రియ:** పనిని తెలియ జేయునది క్రియ.

'పాడుట' అనునది పని, పనిని తెలియజేయునది క్రియ కావున 'పాడుట' అన్నది క్రియ.

**వచనము:** వచనములు రెండు.

ఏక వచనము, బహువచనము

**1. ఏకవచనము :** ఒకే వస్తువును తెలియజేయు పదములు.

ఉదా. కుర్చీ, బల్ల.

**2. బహువచనము :** ఒకటి కంటే ఎక్కువ వస్తువులను తెలియజేయు పదములు.

ఉదా. కుర్చీలు, బల్లలు

**కాలములు:** కాలములు నాలుగు

1. భూతకాలము 2. వర్తమాన కాలము
3. భవిష్యత్కాలము 4. తద్ధర్మకాలము

**1. భూతకాలము :** జరిగిపోయిన విషయములను తెలియజేయునది.

ఉదా :– శాంత పాఠశాలకు వచ్చెను.

**2. వర్తమానకాలము :** జరుగుచున్న విషయములను తెలియజేయునది.

ఉదా :– జమున పాఠము చదువుచున్నది.

**3. భవిష్యత్కాలము :** జరుగబోవు విషయములను తెలియజేయునది.

ఉదా :– కరుణ పాట పాడబోవుచున్నది.

**4. తద్ధర్మకాలము :** ఎప్పుడూ జరిగే పనులను గురించి తెలియజేయునది.

ఉదా : సూర్యుడు ఉదయించును.

గాలి వీచును.

**వాచకములు మూడు విధములు**

**1. మహద్వాచకము :** పురుషులను తెలియజేయు పదాలు.

ఉదా : వాడు, అతడు, రాముడు.

**2. మహతీవాచకము:** స్త్రీలను తెలియజేయు పదాలు.

ఉదా : ఆమె, రాధ, పాప.

**3. అమహద్వాచకము :** జడ వాచకములను తెలియజేయు పదాలు.

ఉదా. పుస్తకము, నల్లబల్ల.

**భాషాభాగాలు:**

1. నామ వాచకము 2. సర్వనామము 3. విశేషణము 4. క్రియ 5. అవ్యయము

ఈ ఐదింటిని భాషాభాగములు అంటారు.

**1. నామవాచకము :** పేర్లను తెలియజేయునది.

ఉదా: కమల, కలువ.

**2. సర్వనామము :** నామవాచకమునకు బదులుగా వాడబడునది.

ఉదా: అతడు, ఆమె, వాడు.

**3. క్రియ :** పనిని తెలుపునవి. ఇవి రెండు రకములు.

**అ) సమాపక క్రియ :** వాక్యము యొక్క అర్థమును పూర్తి చేయు క్రియలు.

ఉదా. బాలురు ఆడుకొనుచున్నారు.

**ఆ) అసమాపక క్రియ :** వాక్యము యొక్క అర్థమును పూర్తి చేయని క్రియాపదము.

ఉదా. కమల పాఠమును విని.

**సమాపక క్రియలు రెండు విధములు.**

**1. సకర్మక క్రియ :** కర్మతో కూడిన క్రియలు.

ఉదా: వాడు పాఠమును వ్రాసెను.

**2. అకర్మక క్రియ :** కర్మలేని క్రియలు.

ఉదా: వాడు వ్రాసెను.

**విశేషణము:**

నామవాచకము, సర్వనామములలోని విశేష విషయమును (రంగును, స్వభావమును, గుణమును) తెలియజేయునది.

**అ) గుణ విశేషణము :** గుణమును తెలుపునది.

ఉదా : మంచి బాలుడు.

**ఆ) క్రియా విశేషణము :** క్రియ యొక్క విశేష విషయమును తెలియజేయునది.

ఉదా. వేగముగా పరిగెత్తెను.

**అవ్యయము :**

లింగ, వచన, విభక్తులు లేని పదములను అవ్యయములు అందురు.

ఉదా : ఆహా! ఔరా! అక్కడ, అప్పుడు.

**వాక్య రకములు:** వాక్యములు మూడు రకములు.

సామాన్య, వాక్యము, సంశ్లిష్ట వాక్యము, సంయుక్త వాక్యము.

**1. సామాన్య వాక్యము :** ఒక సమాపక క్రియ కలిగిన వాక్యము.

ఉదా : దీప పూలను కోసెను.

**సంయుక్త వాక్యము :**

రెండు లేక అంతకంటె ఎక్కువ వాక్యములు కలిసి ఏక వాక్యముగా ఏర్పడునది. సామాన్య వాక్యములను సంయుక్త వాక్యములుగా మార్చునపుడు 'కాని, కాబట్టి, అందువలన, అయితే వంటి ప్రత్యయాలను నడుమ చేర్చవలెను.

ఉదా : దీప పూలను కోసెను కాని దండను కూర్చలేదు.

**విభక్తి ప్రత్యయములు:**

వాక్యములోని పదములకు పరస్పర సంబంధమును కలిగించునవి విభక్తులు. ఆ విభక్తులను తెలుపునవి ప్రత్యయములు.

1. ప్రథమా విభక్తి – డు, ము, వు, లు
2. ద్వితీయా విభక్తి – నిన్, నున్, లన్, కూర్చి, గుఱించి
3. తృతీయా విభక్తి – చేతన్, చేన్, తోడన్, తోన్
4. చతుర్థీ విభక్తి – కొఱకున్, కై
5. పంచమీ విభక్తి – వలనన్, కంటెన్, పట్టి
6. షష్ఠీ విభక్తి – కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్
7. సప్తమీ విభక్తి – అందున్, నన్
8. సంబోధన ప్రథమా విభక్తి – ఓ, ఓయి, ఓరి, ఓసి.

**వాక్య భేదములు**

**1. నిశ్చయార్థక వాక్యము :–** నిశ్చయ విషయాన్ని తెలియ జేయునది వాక్యము.

ఉదా :– పూలు సువాసన వెదజల్లును.

**2. వ్యతిరేకార్థక వాక్యము :–** వ్యతిరేకమైన అర్థమును తెలియజేయు వాక్యము.

ఉదా :– 1. వర్షము కురవ లేదు. 2. పంటలు పండలేదు.

**3. ప్రశ్నార్థక వాక్యము :–** ప్రశ్నించునట్లు వుండువాక్యము.

ఉదా :– నీకు అబ్దుల్ కలాం ఎవరో తెలుసా?

నీకు తెలుగు పాఠ్యపుస్తకంలో ఏ పాఠం ఇష్టం?

**4. ఆశ్చర్యార్థక వాక్యము :–** ఆశ్చర్యాన్ని, విచారాన్ని తెలియజేయు వాక్యము.

ఉదా :– ఆహా! ఆ భవనములు ఎంత ఎత్తుగానున్నవి.


అయ్యో! బస్సు ఎక్కలేక పోయానే!











































- पाठ्यपुस्तक मंडळाची वैशिष्ट्यपूर्ण पाठ्येत्तर प्रकाशने.
- नामवंत लेखक, कवी, विचारवंत यांच्या साहित्याचा समावेश.
- शालेय स्तरावर पूरक वाचनासाठी उपयुक्त.

पुस्तक मागणीसाठी www.ebalbharati.in, www.balbharati.in संकेत स्थळावर भेट द्या.

**साहित्य पाठ्यपुस्तक मंडळाच्या विभागीय भांडारांमध्ये विक्रीसाठी उपलब्ध आहे.**

ebalbharati

विभागीय भांडारे संपर्क क्रमांक : पुणे - ☎ २५६५९४६५, कोल्हापूर- ☎ २४६८५७६, मुंबई (गोरेगाव) - ☎ २८७७१८४२, पनवेल - ☎ २७४६२६४६५, नाशिक - ☎ २३९१५११, औरंगाबाद - ☎ २३३२१७१, नागपूर - ☎ २५४७७१६/२५२३०७८, लातूर - ☎ २२०९३०, अमरावती - ☎ २५३०९६५




మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 411 004.

तेलुगु सरल भारती इयत्ता आठवी (तेलुगु)

₹30.00